RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | మంగళవారం, జూలై 14, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 81 | పేజీలు: 8 | వెల : రూ.1



**కాళేశ్వరంపై కాంగ్రెస్-బీజేపీ కుమ్మక్కు.. కేటీఆర్ సంచలన ఆరోపణలు**

గోదావరి నీళ్లు సముద్రంలోకి వెళ్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శ

కేసీఆర్ కీర్తిని దెబ్బతీసేందుకే కుట్ర జరుగుతోందని వ్యాఖ్య

# ఆరుగురిని చంపిన రాజ్‌కుమార్ ఆత్మహత్య



## మృతదేహం రికవరీ చేసుకున్న పోలీసులు

హైదరాబాద్, జూలై 13 : షాబాద్‌లో ఆరుగురిని హత్య చేసిన కేసు నిందితుడు రాజ్‌కుమార్ ఆత్మహత్య చేసుకున్నాడు. అతని మృతదేహాన్ని కొత్తూరు వద్ద రైల్వే పట్టాలపై స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాలో షాబాద్ దైవాలగూడలో పోక్సో కేసు పెట్టారని ఆరుగురిని హత్య చేశాడు రాజ్‌కుమారు. ఇది దేశ్వాప్తంగా అందర్నీ షాక్‌కి గురి చేస్తుంది. ఈ హత్యలు చేసిన తర్వాత తండ్రికి ఫోన్ చేసిన రాజ్‌కుమార్ తాను ఆత్మహత్య చేసుకుంటాని చెప్పాడు. దీంతో కంగారుపడిన తల్లిదండ్రులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. హత్యలు జరిగిన రోజు నుంచి అతడి కోసం గాలిస్తున్నారు. అయితే మూడు రోజుల తర్వాత ఆరుగురిని హత్య చేసిన హంతకుడు రాజ్‌కుమార్ తన మేనమామ ఊరిలో చనిపోయి కనిపించాడు. కొత్తూరు మండలం పంజర్లలో వ్యక్తి డెడ్‌బాడి ఉందని సమాచారం ఇచ్చారు. పోలీసులు వెళ్లి చూస్తే అతను రాజ్‌కుమార్ అని గుర్తించారు. అతని డెడ్‌బాడీ పక్కనే పాయిజన్ బాటిల్ కూడా ఉండటంతో ఆత్మహత్య చేసుకొని ఉంటాడని తేల్చారు. షాబాద్‌లో తనపై కేసు పెట్టిన బాలిక కుటుంబాన్ని, తన కుటుంబాన్ని అతి కిరాతకంగా శనివారం చంపేశాడు రాజ్‌కుమార్. తనపై పోక్సో కేసు పెట్టిన బాలిక ఇంటికి శుక్రవారం 11 గంటలకు వెళ్లాడు. తలుపు తీసిన వెంటనే బాలిక తల్లిని చంపేశాడు. తర్వాత బాలిక నాన్నమ్మ ప్రాణం తీశాడు. అనంతరం బాలికను బలవంతంగా తీసుకెళ్లిపోయాడు. అక్కడి నుంచి నేరుగా ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న దైవాలగూడకు చేరుకున్నాడు. అక్కడే చెరువుగట్టు వద్ద బాలికపై అత్యాచారం చేసి చంపేశాడు. అనంతరం తన ఇంటికి వెళ్లాడు. పిల్లల్ని చూపించాలని భార్యకు చెప్పి తలుపు తీసిన వెంటనే ఆమె చంపేశాడు. పడుకొని ఉన్న తన పిల్లలు ఇద్దరి గొంతులు కోశాడు. తాగిన మైకంలో తనపై కేసు పెట్టిన వారిపై కక్షపూని రాత్రంతా మారణహోమానికి తెగబడ్డాడు

## రాజ్ కుమార్ మాములోడు కాదు

షాబాద్‌లో ఆరుగురి హత్య కేసు దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. విచ్చలవిడి జీవితానికి, జల్సాలకు అడ్డు వస్తుందనే కారణంతోనే నిందితుడు రాజ్ కుమార్ తన భార్య సరిత, ఇద్దరు పిల్లలను అత్యంత కిరాతకంగా హత్య చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. అతని వేధింపులు భరించలేక విడాకులు కావాలని అడగటమే ఈ దారుణానికి ప్రధాన కారణంగా పోలీసులు నిర్ధారణకు వచ్చారు. ఈ హత్యల కోసం నిందితుడు ముందుగానే పక్కా ప్రణాళిక వేసుకున్నట్లు తెలుస్తోంది.పోలీసులు, కుటుంబసభ్యులు వెల్లడించిన వివరాల ప్రకారం.. రాజ్ కుమార్ ఇంటర్ చదివే రోజుల్లో తనకంటే ఆరేళ్ల పెద్దదైన సరిత వద్దకు ట్యూషన్‌కు వెళ్లేవాడు. ఆ పరిచయంతో ఆమెను ప్రేమ పేరుతో వేధించడం మొదలుపెట్టాడు. ఈ విషయం తెలియడంతో

(మిగతా 2వ పేజీలో)



# తెలంగాణ టెట్ 2026 ఫలితాల విడుదల

## ర్యాంక్ కార్డ్ డౌన్‌లోడ్ చేసుకోండి

హైదరాబాద్, జూలై 13 తెలంగాణలో ఎంతో ఉత్కంఠగా ఎదురుచూసిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (TG TET-2026 Results) ఫలితాలు విడుదలయ్యాయి. రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ సోమవారం (జులై 13న) మధ్యాహ్నం ఈ ఫలితాలను వెల్లడించారు. ఈ ఏడాది జూన్ సెషన్‌లో నిర్వహించిన టీజీ టెట్ పరీక్షల్లో మొత్తం 43.94 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ప్రకటించారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్ నంబర్ ఆధారంగా అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఫలితాలను, స్కోర్ కార్డ్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. తెలంగాణ టెట్ ఫలితాలు, ర్యాంక్ కార్డ్స్ డౌన్‌లోడ్ చేయండి https://tgtet.aptonline.in/UI/IntermedaiteScreens/TET_Results_Screens.aspx

**తెలంగాణ టెట్ ఉత్తీర్ణత శాతం వివరాలు**

ఈ ఏడాది జూన్ 16 నుంచి జూన్ 22వ తేదీ వరకు మొత్తం 10 సెషన్లలో కంప్యూటర్ ఆధారిత పరీక్షగా (జదీ) టెట్‌ను నిర్వహించారు. ఈ జూన్ సెషన్ పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,53,752 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. 74.81 శాతం అంటే 1,15,028 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. ఈ టెట్ ఎగ్జామ్ 2026కు హాజరైన వారిలో 23,623 మంది ఇన్‌సర్వీస్ (ప్రస్తుతం విధుల్లో ఉన్న) ఉపాధ్యాయులు కూడా పరీక్ష రాయగా, వారిలో కేవలం 37.29 శాతం మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. తెలంగాణ టెట్ ఫలితాలు, ర్యాంక్ కార్డ్స్ డౌన్‌లోడ్ చేయండిఇన్‌సర్వీస్ టీచర్ల ఉత్తీర్ణత శాతం తక్కువగా నమోదైంది. విద్యాశాఖ వారికి మరో అవకాశాన్ని కల్పిస్తోంది. ఇప్పటికే ప్రకటించిన విధంగా ఇన్‌సర్వీస్ టీచర్ల కోసం ప్రత్యేక టెట్ నిర్వహించేందుకు విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. దీనికి సంబంధించిన అధికారిక నోటిఫికేషన్ ఈ నెల జూలై 21న జారీ కానుంది. అనంతరం, సెప్టెంబర్ 7వ తేదీ నుంచి సెప్టెంబర్ 11వ తేదీ వరకు ఈ ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ పరీక్షలను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నారు.



## తెలంగాణ అభివృద్ధే లక్ష్యం.. రాజకీయాలకు అతీతంగా కేంద్రం వద్ద రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడాలి: ఎంపీలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు

హైదరాబాద్, వాయిస్ టుడే న్యూస్:లి తెలంగాణ రాష్ట్ర దీర్ఘకాలిక అభివృద్ధి, ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా అన్ని రాజకీయ పార్టీలకు చెందిన పార్లమెంట్ సభ్యులు కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజకీయ భేదాలు పక్కనపెట్టి, కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన అనుమతులు, నిధులు, ప్రాజెక్టులను సాధించేందుకు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ నెల 20 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో, కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, అభివృద్ధి కార్యక్రమాలపై మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో రాష్ట్ర ఎంపీలకు ముఖ్యమంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలను వివరిస్తూ, వాటిని పార్లమెంట్‌లో బలంగా ప్రస్తావించాలని ఎంపీలను కోరారు. సమావేశంలో

(మిగతా 2వ పేజీలో)

## కోస్తా..రక్తం తీస్తా అంటున్న రేవంత్‌పై కేసులు నమోదు చేయాలి : హరీష్‌రావు



హైదరాబాద్ : నన్ను కోసినా పైసలు లేవు అంటున్నావు.. కానీ లక్ష కోట్లు పెట్టి మూసీ సుందరీకరణ చేస్తున్నావు, లక్ష కోట్లతో ఫ్యూచర్ సిటీ కడుతున్నావని సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. నువ్వు మనవవాడితో పూరీలు చేసుకుంటే ప్రాబ్లెమ్ లేదు.. నీ ఫుట్బాల్ సోకుల కోసం వందల కోట్లు ఖర్చు పెడితే ప్రాబ్లెమ్. ఆ పైసల తోని 4 స్కూళ్లు, 4 కాలేజీలు కట్టొచ్చు.. కానీ ఫుట్బాల్ సోకుల కోసం ఖర్చు పెడితే తెలంగాణ ప్రజలు క్షమించరని అన్నారు. పక్క రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగితే ఫుల్ పేజీ యాడ్లు ఇస్తాడు, రైతుబంధు వేస్తే ఎకరానికి ఒక సభ పెడుతాడు.. ఇవ్వనీప్రభుత్వ పైసలే. ఖమ్మంలో రైతుబంధు కోసం సభ పెట్టి 3000 బస్సులు పెట్టాడు.. అంటే దాదాపు 100 కోట్లు పోయినట్లేగా . ఇన్ని చేస్తావు మళ్లీ నన్ను కోసిన పైసల్ లేవు అంటున్నావని అన్నారు. రేవంత్ రెడ్డి కోస్తా, రక్తం తీస్తా అని అంటుంటే డీజీపీ చెప్పిన ఖాకీ బుక్ ఏం చేస్తుంది? రేవంత్ రెడ్డిని కోస్తామని మనం అంటే పోలీసులు ఊరుకుంటారా? కేసులు పెడతారు కదా. హింసను ప్రేరేపిస్తే, క్రిమినల్ మాటలు మాట్లాడితే కేసులు నమోదు చేయాలి కదా.. మరి పోలీసుల కళ్ళు మూసుకుపోయాయా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి సన్నిహితుడు, ఓ మార్కెట్ కమిటీ చైర్మన్ రూ.20 లక్షలు లంచం తీసుకొని పోక్సో, ఆరు హత్యల నిందితుడు రాజ్ కుమార్ అరెస్ట్ కాకుండా కాపాడాడు. పోలీసులు అరెస్ట్ చేయకుండా 45 రోజులు టైమ్ ఇస్తే, నిందితుడు కోర్టుకు పోయి బెయిల్ తెచ్చుకొని ఆరుగురిని హత్య చేశాడు. ఏపీలో వైసీపీ స్పోక్స్పర్సన్ నాగార్జున యాదవ్.. రేవంత్ రెడ్డి పెయింట్ వేస్తాడు అంటే ఆయనను అరెస్ట్ చేశారు. నల్లబాలు ట్విట్టర్లో ట్వీట్ చేస్తే అరెస్ట్ చేశారు. కానీ రేప్ చేసిన నిందితుడు రాజ్ కుమార్ను అరెస్ట్ చేయకుండా, వాడితో కూర్చొని పోలీసులు మందు తాగినారని అయన ఆరోపించారు.




## ధవళేశ్వరం బ్యారేజీకి 117 కొత్త గేట్లు

### వచ్చే ఏడాది జూన్ నాటికి పనులు పూర్తి: : సీఎం చంద్రబాబు

రాజమహేంద్రవరం : ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల పునరుద్ధరణ పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. బ్యారేజ్ వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించి ఇరిగేషన్ అధికారులతో సీఎం మాట్లాడారు. అనంతరం రైతులతో చంద్రబాబు ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. గోదావరి డెల్టా దేశానికే అన్నపూర్ణగా మారిందంటే కాటన్ దొరే అని సీఎం చంద్రబాబు అన్నారు. బ్రిటీష్ వాళ్లు వెళ్లిపోయినా, కాటన్ దొర విగ్రహాలు పెట్టి గౌరవించుకుంటున్నామన్నారు. నాడు బ్యారేజ్ నూతన నిర్మాణానికి మిత్ర కమిటీ సిఫారసు చేసింది. 1970 నుంచి 1980 వరకు నూతన బ్యారేజ్ నిర్మించారు. నాడు నూతన బ్యారేజ్‌ను ఎన్టీఆర్ ప్రారంభించారు. 10 లక్షల 13 వేల ఎకరాలకు సాగునీరు అందించిన పరిస్థితి. 32 లక్షల క్యూసెక్కుల వరద తట్టుకునేలా నిర్మాణం జరిగింది. 50 ఏళ్ల అయ్యాక గేట్లు, మోటార్లు, ఎలక్ట్రిక్ వ్యవస్థ దెబ్బతింది. 2014లో రూ.32 కోట్లతో 194 గేట్లలో 64 గేట్ల మరమ్మతులు చేశామన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు




**ఎల్-నినో ప్రభావాలపై అప్రమత్తం.. మూడు దశల కార్యాచరణతో తెలంగాణ ప్రభుత్వం సిద్ధం: మంత్రి తుమ్మల**

# తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా బోనాల ఉత్సవాలు.. జూలై 16 నుంచి ఆగస్టు 13 వరకు ఘనంగా నిర్వహణ

హైదరాబాద్, వాయిస్ టుడే న్యూస్: తెలంగాణ రాష్ట్ర ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస బోనాల మహోత్సవాలను ఈ ఏడాది అత్యంత వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. జూలై 16 నుంచి ఆగస్టు 13 వరకు గోల్కొండ నుంచి లాల్‌దర్వాజా వరకు జరిగే బోనాల ఉత్సవాలకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో, లక్షలాది మంది భక్తులు బోనాల ఉత్సవాల్లో పాల్గొంటారని అంచనా వేస్తూ, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. దేవాదాయ శాఖ, జీహెచ్ఎంసీ, పోలీసు శాఖ, ట్రాన్స్‌కో, మెట్రో వాటర్ బోర్డు, రోడ్లు-భవనాల శాఖ, పౌర సరఫరాల శాఖ, టీజీఎస్ఆర్టీసీ, రైల్వే, సమాచార ఒ పౌర సంబంధాల శాఖ, పురావస్తు శాఖతో పాటు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. జూలై 16న గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి ఆలయంలో తొలి బోనాలతో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. అనంతరం జూలై 20, 21, 22 తేదీల్లో బల్కంపేట శ్రీ ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. జూలై 20న

(మిగతా 2వ పేజీలో)



వాయిస్

మంగళవారం, జూలై 14, 2026

# తెలంగాణ అభివృద్ధే లక్ష్యం.. రాజకీయాలకు అతీతంగా కేంద్రం వద్ద రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడాలి: ఎంపీలకు సీఎం రేవంత్ పిలుపు



ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, అనిల్ కుమార్ యాదవ్, ఈటల రాజేందర్, కుందూరు రఘువీర్ రెడ్డి, కడియం కావ్య, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రఘురాం రెడ్డి, కొండా విశ్వేశ్వర్ రెడ్డితో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**హైదరాబాద్‌కు ఐఐఎం కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి**

దేశంలోని ఆరు మహానగరాల్లో హైదరాబాద్ ఒకటిగా ఉండి, దేశ జీడీపీలో కీలక పాత్ర పోషిస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (IIM) ఏర్పాటు కోసం కేంద్ర ఆర్థిక శాఖ అనుమతి అవసరమని, ఈ విషయంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి రాష్ట్ర ఎంపీలు విజ్ఞప్తి చేయాలని సూచించారు.

**మెట్రో, రీజినల్ రింగ్ రోడ్ పనులు వేగవంతం చేయాలి**

హైదరాబాద్ మెట్రో ఫేజ్–1 స్వాధీనం, ఫేజ్–2 విస్తరణకు సంబంధించి కేంద్రంతో జరుగుతున్న చర్చలను సీఎం వివరించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి వాదీ×జాౠాను కన్సల్టెంట్‌గా నియమించేందుకు కేంద్రం అంగీకరించిందని, ప్రక్రియ వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఈ అంశంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. రీజినల్ రింగ్ రోడ్ (RRR) ఉత్తర భాగంలో 95 శాతం భూసేకరణ పూర్తయిందని, దక్షిణ భాగానికి కేంద్ర మంత్రిమండలి ఆమోదం అవసరమని తెలిపారు. ఈ అంశాన్ని కూడా పార్లమెంట్‌లో ప్రస్తావించాలని సూచించారు.

**మూసీ పునరుజ్జీవనం, జల ప్రాజెక్టులకు కేంద్ర సహకారం అవసరం**

మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు మొదటి దశ టెండర్ల దశకు చేరిందని, దీనిని అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద చేర్చేందుకు కేంద్రం ఆమోద పత్రం ఇవ్వాల్సి ఉందన్నారు. ఈ విషయంపై కేంద్ర మంత్రిని కలిసి విజ్ఞప్తి చేయాలని ఎంపీలను కోరారు. తుంగభద్ర జలాల వినియోగం, గోదావరి–నాగార్జునసాగర్ అనుసంధానం, గోదావరి–కావేరి లింక్ ప్రాజెక్టు, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు, ఏపీ నుంచి పెండింగ్‌లో ఉన్న ఎన్‌వోసీలు వంటి అంశాలను కూడా సీఎం సమావేశంలో వివరించారు. ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేసి తెలంగాణకు న్యాయమైన నీటి వాటా సాధించేందుకు ఎంపీలు కేంద్రం వద్ద కృషి చేయాలని కోరారు.

**ఎయిర్‌పోర్టులు, బుల్లెట్ రైలు ప్రాజెక్టులపై దృష్టి**

శంషాబాద్ నుంచి బెంగళూరు, చెన్నై, ముంబై నగరాలకు ప్రతిపాదిత బుల్లెట్ రైలు మార్గాల అలైన్‌మెంట్ దాదాపు ఖరారైందని సీఎం తెలిపారు. ఆదిలాబాద్ డిఫెన్స్ ఎయిర్‌పోర్టు, వరంగల్ ఎయిర్‌పోర్టుకు అవసరమైన భూసేకరణ పూర్తయిందని, అక్కడ ఎంఆర్‌వో (Maintenance, Repair & Overhaul) కేంద్రాలు, ఎయిర్ కార్గో సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు కేంద్రం సహకారం అందించాలని ఎంపీలను కోరారు.

**రాష్ట్ర ప్రయోజనాల కోసం అన్ని పార్టీల ఎంపీలు కలిసి పనిచేయాలి**

రాష్ట్ర ప్రయోజనాల విషయంలో కేంద్ర ప్రభుత్వంతో సానుకూలంగా పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎంపీలకు అవసరమైన సమాచారం, సమన్వయం కోసం ఢిల్లీ తెలంగాణ భవన్‌లో ఐఏఎస్ అధికారి అద్వైత్ కుమార్ సింగ్‌ను ప్రత్యేకంగా నియమించినట్లు తెలిపారు. పెండింగ్ అంశాలకు సంబంధించిన అన్ని వివరాలను ఆయన ద్వారా పొందవచ్చని సూచించారు. అన్ని పార్టీల ఎంపీలను సమన్వయం చేసుకుంటూ రాష్ట్ర అభివృద్ధి కోసం ఉమ్మడిగా ముందుకు సాగాలని ఎంపీల కన్వీనర్ డాక్టర్ మల్లు రవికి ముఖ్యమంత్రి సూచించారు. సమావేశంలో ఎంపీలు కూడా రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను ప్రస్తావించి తమ అభిప్రాయాలను వెల్లడించారు.

# ఎల్-నినో ప్రభావాలపై అప్రమత్తం.. 3 దశల కార్యాచరణతో తెలంగాణ ప్రభుత్వం సిద్ధం: మంత్రి తుమ్మల




హైదరాబాద్, వాయిస్ టుడే న్యూస్: వానాకాలం--2026లో ఎల్–నినో ప్రభావాలను దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి పరిస్థితినైనా సమర్థంగా ఎదుర్కొనేలా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మూడు దశల కంటింజెన్సీ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి అమలు చేస్తున్నామని వెల్లడించారు. సోమవారం హైదరాబాద్‌లోని ఇక్రిశాట్ (ICRISAT)లో భారత వాతావరణ శాఖ (IMD), ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్‌సీడ్స్ రీసెర్చ్ (IIOR), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ (IIMR), సెంట్రల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డ్రైల్యాండ్ అగ్రికల్చర్ (CRIDA) శాస్త్రవేత్తలు, వ్యవసాయ అనుబంధ శాఖల ఉన్నతాధికారులతో మంత్రి సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో వివిధ శాస్త్రవేత్తలు ఎల్–నినో ప్రభావాలను ఎదుర్కొనేందుకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళికలను మంత్రికి వివరించారు. ముఖ్యంగా కరువు పరిస్థితులను తట్టుకునే ప్రత్యామ్నాయ పంటలు, తక్కువ నీటితో సాగు చేయగల పంట రకాలు, ఇప్పటికే సాగులో ఉన్న పంటలను రక్షించేందుకు తీసుకోవాల్సిన యాజమాన్య చర్యలపై నివేదికలను సమర్పించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, శాస్త్రవేత్తలు సూచించిన ప్రతి వ్యవసాయ యాజమాన్య చర్యను క్షేత్రస్థాయిలో రైతులకు చేరవేసి తప్పనిసరిగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ, ఉద్యానవన, అనుబంధ శాఖల అధికారులు నిరంతరం గ్రామాల్లో పర్యటిస్తూ పరిస్థితులను పర్యవేక్షించాలని సూచించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో వర్షపాతం పరిస్థితులను ప్రభుత్వం రోజువారీగా సమీక్షిస్తోందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం 13 జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదుకాగా, 20 జిల్లాల్లో వర్షపాతం లోటు ఉందన్నారు. వర్షాభావం ఉన్న జిల్లాల్లో కలెక్టర్లు, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు సంయుక్తంగా సమీక్షలు నిర్వహించి అవసరమైన చర్యలను వెంటనే చేపట్టాలని ఆదేశించారు. ఎల్–నినో పరిస్థితులను శాస్త్రీయ పద్ధతుల్లో ఎదుర్కొనేందుకు రాష్ట్రంలో లిడైనమిక్ డిస్ట్రిక్ట్ స్పెసిఫిక్ రెస్పాన్స్ (DSR) విధానాన్ని అమలు చేయాలని మంత్రి సూచించారు. ఈ విధానంలో భాగంగా నిజ సమయ వర్షపాతం పర్యవేక్షణ, వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు, నేల తేమ పరిశీలన, పంటల ఎదుగుదల అంచనా, వాతావరణ ప్రమాద విశ్లేషణ, ప్రత్యామ్నాయ పంటల కార్యాచరణ, పొలాల్లో నేల తేమ సంరక్షణ, పంటల వైవిధ్యీకరణ వంటి శాస్త్రీయ విధానాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. రైతులు భారత వాతావరణ శాఖ సూచనలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాల సలహాలను పాటిస్తూ సాగు ప్రణాళికలు రూపొందించుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం రైతులకు అవసరమైన సాంకేతిక సహాయం, మార్గదర్శకాలు, ప్రత్యామ్నాయ పంటల వివరాలను నిరంతరం అందుబాటులో ఉంచుతుందని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సురేంద్రమోహన్, ఇక్రిశాట్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ స్టాన్‌ఫోర్డ్ బ్లేడ్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, ఉద్యానవన శాఖ డైరెక్టర్ యాస్మిన్ బాషా, సహకార శాఖ కమిషనర్ రాహుల్ రాజ్, హాకా ఎండీ చంద్రశేఖర్, గిడ్డంగుల శాఖ ఎండీ లక్ష్మీ, ౹+ౠాణాజ సీఎండీ జితేష్ పాటిల్, వ్యవసాయ, ఉద్యానవన విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లు జానయ్య, రాజిరెడ్డి, ఇక్రిశాట్ ప్రధాన శాస్త్రవేత్త హరికిషన్‌తో పాటు పలువురు శాస్త్రవేత్తలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మాజీ జవాన్‌కు రూ.1.25 కోట్ల పరిహారం.. సీఆర్పీఎఫ్ తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు

**విధుల్లో చూపు కోల్పోయిన కానిస్టేబుల్‌ను తొలగించడంపై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు**

**సీఆర్పీఎఫ్ చర్య చట్టవిరుద్ధమని, వికలాంగుల చట్టాన్ని ఉల్లంఘించడమేనని స్పష్టీకరణ**

**బాధిత మాజీ కానిస్టేబుల్‌కు రూ.1.25 కోట్లు పరిహారంగా చెల్లించాలని ఆదేశం**

**కేంద్ర ప్రభుత్వం, సీఆర్పీఎఫ్ దాఖలు చేసిన అప్పీల్‌ను కొట్టివేసిన ధర్మాసనం**

**ప్రత్యామ్నాయ ఉద్యోగం ఇవ్వడం విధి, విచక్షణ కాదని కోర్టు వ్యాఖ్య**



విధుల్లో ఉండగా కంటిచూపు కోల్పోయిన ఓ కానిస్టేబుల్‌ను సర్వీస్ నుంచి తొలగించడం చట్టవిరుద్ధమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ కేసులో కేంద్ర రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) తీరును తీవ్రంగా తప్పుబట్టిన న్యాయస్థానం, బాధిత కానిస్టేబుల్‌కు రూ.1.25 కోట్లు పరిహారంగా చెల్లించాలని ఆదేశించింది. హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం, సీఆర్పీఎఫ్ దాఖలు చేసిన అప్పీల్‌ను కొట్టివేసింది. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఏజీ మసీహ్‌తో కూడిన ధర్మాసనం సోమవారం ఈ తీర్పును వెలువరించింది. సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ (డ్రైవర్)గా పనిచేస్తున్న బలి రామ్, 1996లో విధి నిర్వహణలో ఉండగా కంటిచూపు సమస్యకు గురయ్యారు. దీంతో 1998లో ఆయన్ను వైద్యపరంగా అనర్హుడిగా ప్రకటించి, సర్వీస్ నుంచి తొలగించారు. ఇది 1995 నాటి వికలాంగుల హక్కుల చట్టంలోని సెక్షన్ 47ను ఉల్లంఘించడమేనని కోర్టు తేల్చి చెప్పింది. “వికలాంగుల చట్టం ప్రకారం బాధితుడికి ప్రత్యామ్నాయ ఉద్యోగం కల్పించడం తప్పనిసరి విధి, అది అధికారుల విచక్షణ కాదు. బాధితుడి కోసం ఒక కుర్చీని అధికారులే వెతకాలి, అంతేగానీ అతడు వచ్చి ప్రాధేయపడేవరకు ఆగకూడదు” అని ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ప్రభుత్వ సంస్థ అయిన సీఆర్పీఎఫ్ చట్టపరమైన బాధ్యతను విస్మరించడం ఆశ్చర్యం కలిగిస్తోందని పేర్కొంది. బలి రామ్ దాదాపు మూడు దశాబ్దాలుగా సర్వీస్‌కు దూరంగా ఉండి, ఇప్పటికే పదవీ విరమణ వయసు దాటడంతో తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవడం సాధ్యం కాదని కోర్టు పేర్కొంది. అందువల్ల, హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవరిస్తూ, బకాయిపడ్డ జీతభత్యాలు, వడ్డీ, కేసు ఖర్చులతో కలిపి ఏకమొత్తంగా రూ.1.25 కోట్లు చెల్లించాలని ఆదేశించింది. ఎనిమిది వారాల్లోగా ఈ మొత్తాన్ని చెల్లించాలని స్పష్టం చేసింది. ఈ పరిహారాన్ని బాధితుడు సక్రమంగా పెట్టుబడి పెట్టేందుకు, అతని వైద్య అవసరాలను పర్యవేక్షించేందుకు స్థానిక న్యాయ సేవాధికార సంస్థ సహాయం చేయాలని కూడా సూచించింది.



# హైదరాబాద్‌లో కలకలం.. రోడ్డుపై 500 ఓటర్ కార్డులు!

**హైదరాబాద్ శివార్లలో 500కు పైగా ఓటర్ కార్డుల గుర్తింపు**

**జల్‌పల్లి రోడ్డుపై ఓ బ్యాగులో వదిలివేసిన వైనం**

**చాలా వరకు కార్డులు చాంద్రాయణగుట్ట నియోజకవర్గానివేనని నిర్ధారణ**

**అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం, విచారణకు డిమాండ్**

హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో తీవ్ర కలకలం రేపిన ఘటనలో, 500కు పైగా ఓటర్ గుర్తింపు కార్డులు రోడ్డుపై పడి ఉండటం వెలుగులోకి వచ్చింది. పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జల్‌పల్లి ఫారెస్ట్ పార్క్ సమీపంలో, జల్‌పల్లి రోడ్డుపై ఈ ఘటన సోమవారం చోటుచేసుకుంది. రోడ్డుపై అనుమానాస్పదంగా పడి ఉన్న బ్యాగును గమనించిన కొందరు స్థానికులు, మీడియాకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, ఆ బ్యాగును స్వాధీనం చేసుకున్నారు. విచారణ ప్రారంభించగా, అందులో లభించిన ఓటర్ కార్డులు అధికంగా చాంద్రాయణగుట్ట అసెంబ్లీ నియోజకవర్గానికి చెందినవిగా గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం జరుగుతున్న తరుణంలో ఈ ఘటన చోటుచేసుకోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇంకా చాలా మందికి ఓటర్ కార్డులు అందాల్సి ఉండగా, ఇలా వందలాది కార్డులు రోడ్డుపై పడేసి ఉండటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కీలకమైన పత్రాల నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని వారు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, కార్డులను వెంటనే అసలైన యజమానులకు చేర్చాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో జూలై 24 వరకు ఇంటింటి ఓటర్ల సర్వే జరుగుతుండగా, జూలై 31న ముసాయిదా జాబితా విడుదల చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఈ ఘటన అధికారుల పనితీరుపై అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది.



# కాళేశ్వరంపై కాంగ్రెస్-బీజేపీ కుమ్మక్కు.. కేటీఆర్ సంచలన ఆరోపణలు

**గోదావరి నీళ్లు సముద్రంలోకి వెళ్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శ**

**కేసీఆర్ కీర్తిని దెబ్బతీసేందుకే కుట్ర జరుగుతోందని వ్యాఖ్య**

**వెంటనే నీటిని ఎత్తిపోయకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళన చేస్తామని హెచ్చరిక**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం, బీజేపీ కలిసి కాళేశ్వరం ప్రాజెక్టును దెబ్బతీసేందుకు కుమ్మక్కయ్యాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు (కేటీఆర్) తీవ్రస్థాయిలో ఆరోపించారు. రాష్ట్రంలో కరవు పరిస్థితులు నెలకొంటున్న తరుణంలో, గోదావరి జలాలను ఉద్దేశపూర్వకంగానే సముద్రం పాలు చేస్తూ రైతులను ఇబ్బందుల్లోకి నెడుతున్నారని ఆయన మండిపడ్డారు. సోమవారం కరీంనగర్ జిల్లాలోని మిడ్ మానేరు జలాశయాన్ని సందర్శించిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. వేల టీఎంసీల గోదావరి జలాలు వృథాగా సముద్రంలోకి వెళ్తున్నా, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రాజెక్టు ద్వారా నీటిని ఎత్తిపోసేందుకు చొరవ చూపడం లేదని విమర్శించారు. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా పంటలు ఎండిపోవడమే కాకుండా, హైదరాబాద్, కరీంనగర్ వంటి ప్రధాన నగరాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గోదావరికి వరద ప్రవాహం లేదంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలను కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ నీటిని విజయవంతంగా ఎత్తిపోస్తోందని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. మరమ్మతులు పూర్తయినప్పటికీ, కేవలం రాజకీయ దురుద్దేశంతో ఎన్డీఎస్ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ) నివేదికను సాకుగా చూపి తెలంగాణ ప్రభుత్వం నీటిని విడుదల చేయడం లేదని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన ఈ ప్రాజెక్టుకు చెడ్డపేరు తెచ్చేందుకే కాంగ్రెస్, బీజేపీలు కలిసి కుట్రలు చేస్తున్నాయని కేటీఆర్ ధ్వజమెత్తారు. ప్రభుత్వం తక్షణమే కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీటిని ఎత్తిపోయకపోతే, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా బోనాల ఉత్సవాలు.. జూలై 16 నుంచి ఆగస్టు 13 వరకు ఘనంగా నిర్వహణ

ఎదుర్కోలు, జూలై 21న కళ్యాణం, జూలై 22న రథోత్సవం జరుగుతాయి. ఆగస్టు 2న సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో బోనాలు, ఆగస్టు 3న రంగం కార్యక్రమం నిర్వహించనున్నారు. ఆగస్టు 9న లాల్‌దర్వాజా శ్రీ సింహవాహిని మహంకాళి అమ్మవారి బోనాలతో పాటు నగరంలోని ప్రధాన దేవాలయాల్లో వైభవంగా ఉత్సవాలు జరగనున్నాయి. భక్తుల సౌకర్యార్థం ఆలయాల వద్ద ప్రత్యేక క్యూ లైన్లు, తాగునీటి సదుపాయం, పారిశుద్ధ్య నిర్వహణ, నిరంతర విద్యుత్ సరఫరా, రహదారుల మరమ్మతులు, ట్రాఫిక్ నియంత్రణ, వైద్య శిబిరాలు, భద్రతా ఏర్పాట్లు, ప్రత్యేక ఆర్టీసీ బస్సులు, పూలు, విద్యుద్దీపాలతో అలంకరణలు వంటి అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. బోనాల ఉత్సవాల సందర్భంగా పాత జీహెచ్ఎంసీ పరిధిలోని లి3,427 దేవాలయాలకు రూ.15,05,41,150లి నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినట్లు వెల్లడించారు. ఈ నిధులను దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో విడుదల చేసినట్లు పేర్కొన్నారు. గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి, సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి, చిలకలగూడ కట్ట మైసమ్మ–పోచమ్మ, హరిబౌలిలోని అక్కన్న–మాదన్న దేవాలయం, కార్వాన్ దర్బార్ మైసమ్మ, లాల్‌దర్వాజా శ్రీ సింహవాహిని మహంకాళి, చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంతో పాటు నగరంలోని సుమారు 30 ప్రధాన ఆలయాల్లో రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సంప్రదాయబద్ధంగా పట్టువస్త్రాలు సమర్పించనున్నట్లు తెలిపారు. అనంతరం సంప్రదాయ ఫలహారం బండ్ల ఊరేగింపులు కూడా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్న మంత్రి, ప్రతి భక్తుడికి సురక్షితమైన, సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మహిళలకు టీజీఎస్ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అందుబాటులో ఉన్నందున రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని బోనాల మహోత్సవాలను విజయవంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

# ఆరుగురిని చంపిన రాజ్‌కుమార్ ఆత్మహత్య

సరిత తల్లిదండ్రులు ఆమెకు పెళ్లి సంబంధాలు చూడటం ప్రారంభించారు. అయితే, రాజ్ కుమార్ ఆ సంబంధాలను చెడగొడుతూ వచ్చాడు. చివరికి 2018లో సరితను పెళ్లి చేసుకున్నాడు. డ్రైవర్‌గా పనిచేసే రాజ్ కుమార్ కాలక్రమేణా బెట్టింగులు, జూదం, మద్యం వంటి వ్యసనాలకు బానిసయ్యాడు. ఈ క్రమంలో ఏకంగా రూ.2 కోట్ల వరకు అప్పులు చేశాడు.అప్పుల వాళ్ల ఒత్తిడి పెరగడంతో ఆత్మహత్య చేసుకుంటానని తల్లిదండ్రులను బెదిరించి, కొంత పొలం అమ్మించి అప్పులు తీర్చాడు. ఆ తర్వాత కూడా అతని ప్రవర్తనలో మార్పు రాలేదు. మిగిలిన పొలాన్ని కూడా తల్లిదండ్రులను నమ్మించి అమ్మేసి ఆ డబ్బుతో జల్సాలు చేశాడు. నిత్యం మద్యం సేవించి ఇంటికి వచ్చి భార్య సరితను తీవ్రంగా వేధించేవాడు. అతని టార్చర్ భరించలేని ఆమె, విడాకులు ఇవ్వమని కోరింది. దీంతో తన విచ్చలవిడి జీవితానికి భార్య అడ్డుగా ఉందని భావించిన రాజ్ కుమార్, ఆమెపై తీవ్రమైన పగ పెంచుకున్నాడు. ముందస్తు ప్రణాళిక ప్రకారం శుక్రవారం రాత్రి భార్య సరిత, ఇద్దరు పిల్లలను దారుణంగా హత్య చేసి పరారయ్యాడు. ఈ కేసులో పోలీసులు దర్యాప్తును మరింత వేగవంతం చేసి మరిన్ని వివరాలు సేకరిస్తున్నారు.

# అంతర్జాతీయ చెస్‌లో విజయవాడ బాలిక సత్తా.. ఒకే టోర్నీలో రెండు పతకాలు!

విజయవాడకు చెందిన యెర్నేనేని రాగ్విక అంతర్జాతీయ చెస్ వేదికపై అద్భుత ప్రతిభ కనబరిచారు. సింగపూర్‌లో నిర్వహించిన ఫిడే రేటెడ్ చెస్ టోర్నమెంట్‌లో అండర్–8 బాలికల విభాగంలో ఆమె రెండు పతకాలు సాధించి సత్తా చాటారు. ఈ టోర్నీలో రాగ్విక రాపిడ్ విభాగంలో రజత పతకాన్ని, స్టాండర్డ్ విభాగంలో కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. విజయవాడ సమీపంలోని తాడిగడప, తులసి నగర్‌లో గల నెక్ట్స్ జెన్ స్కూల్‌లో రాగ్విక మూడో తరగతి అభ్యసిస్తున్నారు. ఈ చిన్నారి కోచ్‌లు బండారు మహాలక్ష్మి, కనగర్ల గుణశేఖర్ వద్ద శిక్షణ పొందుతున్నారు. అంతర్జాతీయ స్థాయిలో విజయం సాధించిన రాగ్వికను సోమవారం కృష్ణా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.వి. బసవేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు. మచిలీపట్నంలోని యూనివర్సిటీ ఛాంబర్‌లో రాగ్వికతో పాటు ఆమె తండ్రి యెర్నేనేని రత్నప్రసాద్‌ను ఆయన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ బసవేశ్వరరావు మాట్లాడుతూ.. ఇంత చిన్న వయసులోనే రాగ్విక అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం గర్వకారణమని కొనియాడారు. ఆమె ప్రతిభ ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ టోర్నీలలో మరిన్ని విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

# ఆరుద్ర నక్షత్రం సందర్భంగా బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో భక్తుల రద్దీ

### రెండో శ్రీశైలంగా పేరుగాంచిన ఆలయంలో విశేష అభిషేకాలు

### -- అన్నదానానికి రూ.1 లక్ష విరాళం





పటాన్ చెరు (వాయిస్ టుడే న్యూస్): పటాన్‌చెరు నియోజకవర్గ అమీన్పూర్ బీరంగూడ గుట్టపైన సోమవారం రోజున ఆరుద్ర నక్షత్రం రావడంతో బీరంగూడ గుట్టపై వెలసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. ఈ విశిష్టమైన రోజున స్వామివారిని దర్శించుకోవడానికి వేలాది మంది భక్తులు ఆలయానికి తరలివచ్చి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఎన్నో ఏళ్లకు ఒకసారి సోమవారం రోజున ఆరుద్ర నక్షత్రం రావడం అత్యంత పవిత్రమైన సందర్భంగా భావించిన భక్తులు మునుపెన్నడూ లేని విధంగా అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రహ్లాద్ మాట్లాడుతూ, తెల్లవారుజాము నుంచే స్వామివారికి మహా రుద్రాభిషేకం నిర్వహించామని తెలిపారు. అనంతరం భక్తులందరికీ నిరంతరంగా అభిషేకాలు నిర్వహించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని, ఎంతమంది భక్తులు వచ్చినా ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవాదాయ శాఖ అధికారులు అన్ని చర్యలు తీసుకున్నారని చెప్పారు.

ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ, గతంలో ఎన్నడూ లేనివిధంగా భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేశారని తెలిపారు. సోమవారం రోజున ఆరుద్ర నక్షత్రం కలిసిరావడంతో పరమశివుడికి అభిషేకం చేస్తే ఎన్నో జన్మల పుణ్యఫలం లభిస్తుందనే విశ్వాసంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారని పేర్కొన్నారు. ఆలయంలో నిత్యం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి భక్తుల నుంచి విశేష సహకారం అందుతోందని, ఈ సందర్భంగా వినోద్ కుమార్ కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం కోసం రూ.1 లక్షల విరాళాన్ని అందించడం అభినందనీయమని ఆయన అన్నారు. రెండో శ్రీశైలంగా పేరుగాంచిన ఈ దేవాలయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవాదాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ధర్మకర్తల మండలి సభ్యులందరూ కలిసి అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి సతీమణి పట్నం సునీత మహేందర్ రెడ్డి స్వామివారికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ స్వామివారికి అభిషేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో, దేవాదాయ శాఖ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

### -- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ జులై 13(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంచినీటి సమస్యతో వచ్చిన స్థానికుల ఫిర్యాదుపై సంబంధిత వాటర్ వర్క్స్ జీఎం శ్రీమతి మాధవి ఫోన్‌లో మాట్లాడి సమస్యను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా జగద్గిరిగుట్ట లో పార్కు ఏర్పాటు గురించి వచ్చిన స్థానికుల వినతి మేరకు సంబంధిత మున్సిపల్ అధికారులతో మాట్లాడి తగు చర్యలను తీసుకోవాలని అధికారులను కోరారు, అలాగే ఇతర ప్రజా సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టేలా అధికారులకు సూచించారు. అదేవిధంగా పలువురు స్థానికులు తమ కుటుంబాల్లో జరగనున్న వివిధ శుభకార్యాలకు మరియు దేవాలయాలకు సంబంధించిన సంబంధించిన ఆహ్వాన పత్రికలను మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అందజేసి, కార్యక్రమాలకు హాజరు కావాలని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల వెల్ఫేర్



అసోసియేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుజనాన ఆర్ట్స్ క్రియేషన్స్ 'ఎక్సలెంట్ అవార్డు--2026' అందుకున్న సామాజిక సేవకుడు కోలా రవీందర్ ముదిరాజ్

కుత్బుల్లాపూర్ జులై 13(వాయిస్ టుడే ): సుజనాన ఆర్ట్స్ క్రియేషన్స్ వారి ఆధ్వర్యంలో సకల కళా సమ్మేళనం సందర్భంగా ఎక్సలెంట్ అవార్డు 20 26 సంవత్సరానికి దిల్సుఖ్ నర్ లోగల బాబు జగ్జీవన్ రామ్, ఆడిటోరియంలో, డాక్టర్ వేణుగోపాల చారి మాజీ కేంద్రమంత్రివర్యులు వారి ఆధ్వర్యంలో సామాజిక పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్ ఘనంగా సన్మానించి, మాట్లాడుతూ సమాజ సేవ చేసే వారిని సన్మానించడం నాకు గర్వంగా ఉంది రవీందర్ పర్యావరణ పై నీటి పొదుపు పై, ప్రతి ప్లాటులో ఇంకుడు గుంతలు ఇంజక్షన్ బోర్ ఉండాలని, ప్లాస్టిక్ నివారించాలని, చిన్నపిల్లలకు ఈతపై అవగాహన కల్పించాలని చేస్తున్న పోరాటాన్ని నేను స్వాగతిస్తూ ఉన్నాను ఆయన కోరిక నెరవేరాలని ఆ భగవంతున్ని ప్రభుత్వాన్ని కోరుకుంటూ, చిన్నపిల్లల నృత్యాలు చూస్తూ ఉంటే పిల్లల నైపుణ్యాన్ని ఈ విధంగా బయటికి తీయడం ఆనందదాయకం చిన్నపిల్లలకు ఫోన్లు ఇవ్వడం ప్రమాదకరం చిన్నపిల్లలు ఫోన్ చూస్తేనే భోజనం చేస్తున్నారని కనబడుతుంది అందుకని చిన్న పిల్లలకు ఇటువంటి కళా నైపుణ్యాన్ని నృత్యాలను చూయిస్తూ నేర్పించాలని కలలను కాపాడుకోవాలని అన్నారు, తదుపరి అవార్డులు ఇవ్వడం జరిగింది,మరియు ఆర్ఆర్ పిల్లే కూడా అవార్డు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రాజేంద్ర కుమార్ పూనా ఆర్టిస్ట్, శ్రీమతి డాక్టర్ సముద్రాల శ్రీదేవి , డాక్టర్ శ్రీమతి భాగ్యలక్ష్మి రెడ్డి, మరియు వీర భోగ వసంతరాయులు ప్రజా ప్రతి, మొదలగువారు పాల్గొని వివిధ రంగాల్లో విద్యార్థులు నృత్య ప్రదర్శన అద్భుతంగా చేయడంతో విద్యార్థులకు బహుమతులు మేమొ టోలు, అందజేయడం జరిగింది ఈ కార్యక్రమానికి వచ్చినటువంటి పిల్లల తల్లిదండ్రులు ప్రేక్షకులు ఎంతో ఆనంద ఉత్సవాల్లో మునిగిపోయినారు ఆడిటోరియం అంత చప్పట్లతో మారుమోగింది అవార్డు రావడంతో రవీందర్ అను నాకు ఇంకా బాధ్యత పెరిగిందని భావిస్తున్నాను మునుముందు నా సాయి శక్తుల ప్రజలకు సేవ చేస్తానని సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటానని ఆ భగవంతుడు నాకు మీ అందరి ఆశీస్సులతో ఆయురారోగ్యాలు ఇవ్వాలని కోరడం జరిగింది.

## వాస్ గ్లోబల్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ సెంటర్ ప్రారంభం

### శివంరోడ్‌లో వాస్ గ్లోబల్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, సంస్థ ఎండి పి అభిషేక్ రెడ్డి



హైదరాబాద్: జూలై 13;(వాయిస్ టూ డే): విదేశాలకు వెళ్లి ఉన్నత విద్యను చదువుకోవడం కోసం కావలసిన సలహాలు సూచనలు ఇవ్వడం, బ్యాంకు రుణాలు పైన వాస్ గ్లోబల్ ఎడ్యుకేషన్ సంస్థ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అండగా నిలుస్తూ మంచి ఆదరణ పొందాలని ఇందుకోసం నిర్వాకులు అంకిత భావంతో పనిచేయాలని అంబర్పేట ఎమ్మెల్యే ఆలేరు వెంకటేష్ సూచించారు. విదేశీ విద్య పైన అనుభవం కలిగిన పి అభిషేక్ రెడ్డి విద్యానగర్ శివం రోడ్ లో ఏర్పాటు చేసిన వాస్ గ్లోబల్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ సంస్థ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉన్నత విద్యా కోసం విదేశాలకు వెళ్లాలని భావించే గ్రామీణ ప్రాంతాల పేద విద్యార్థులకు వాస్ గ్లోబల్ కన్సల్టెన్సీ సంస్థ అండగా నిలవాలని సూచించారు. వాసు గ్లోబల్ ఎడ్యుకేషన్ సంస్థ ఎండి పి అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ డిగ్రీ, బీటెక్, పీజీ తో పాటు ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులకు విదేశాలలో ఉన్నత విద్య అందించేందుకు తమ సంస్థ వారిదిగా పనిచేస్తుందని తెలిపారు. తమ సంస్థ ద్వారా విదేశీ విద్యకు వెళ్లే వారికి సరైన మార్గదర్శకాలు తెలియజేయడంతో పాటు, సరేనా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ చదివిన చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి గోవర్ధన్ రెడ్డి, పి.ఎన్.రెడ్డి, సామ్రాట్ నేత తదితరులు పాల్గొన్నారు.




## భారతి నగర్ డివిజన్‌లో పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్‌ను కోరిన మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి

పటాన్ చెరు (వాయిస్ టుడే న్యూస్) : భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి నేడు సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి డివిజన్‌కు సంబంధించిన పలు ప్రజా సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా బీహెచ్ఈఎల్ హాల్ట్ ఎంఎంటీఎస్ స్టేషన్ నుంచి విద్యుత్‌నగర్ వరకు ప్రతిపాదిత బీటీ రోడ్డు పనులు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, ఆ పనులకు సంబంధించిన టెండర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరారు. అలాగే భారతి నగర్ డివిజన్‌లో పారిశుద్ధ్య నిర్వహణ సంతృప్తికరంగా లేదని, పార్కులు, ఖాళీ స్థలాలు మరియు పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించి పరిశుభ్రత చర్యలను మరింత సమర్థవంతంగా చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సింధు ఆదర్శ్ రెడ్డి కోరారు.

## నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్

### పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### ఆరు లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసిల పంపిణీ

పటాన్ చెరు (వాయిస్ టుడే న్యూస్) : ఆపద కాలంలో మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బీరంగూడ ఎన్ఎస్ఎల్ కాలనీకి చెందిన పుష్పలత, ప్రగ్య శ్రీ తల్లి కూతుర్లు. ప్రగ్యశ్రీ గత కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతుంది. కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ కోసం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. శస్త్ర చికిత్స తదనంతర ఖర్చుల నిమిత్తం మంజూరైన ఆరు లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసిని సోమవారం సాయంత్రం వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..



ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎల్ఓసి లతోపాటు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నమని తెలిపారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రాజ్యసభలో బీఆర్ఎస్ పక్ష నేతగా ఎంపికైన ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు ఘన సన్మానం



హైదరాబాద్, వాయిస్ టుడే న్యూస్: రాజ్యసభలో బీఆర్ఎస్ పక్ష నేతగా, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్‌గా నియమితులైన రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను పలువురు ప్రముఖులు ఘనంగా సన్మానించారు. సోమవారం రాత్రి బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యుడు సీ. విఠల్ తన సన్నిహితులు, మిత్రులతో కలిసి ఎంపీ రవిచంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. రాజ్యసభలో బీఆర్ఎస్ పక్ష నేతగా, పార్లమెంటరీ పార్టీ లీడర్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్లమెంట్‌లో తెలంగాణ ప్రజల సమస్యలను సమర్ధవంతంగా ప్రస్తావించి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని, తెలంగాణ ప్రజల హక్కులు, రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణ కోసం రాజ్యసభలో బీఆర్ఎస్ తరపున గట్టిగా గొంతు వినిపిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీ. విఠల్‌తో పాటు పలువురు ప్రముఖులు, సన్నిహితులు, మిత్రులు పాల్గొని ఎంపీ రవిచంద్రకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు శుభాకాంక్షలు తెలిపిన పెద్దాపురం బీఆర్ఎస్ నాయకులు



హైదరాబాద్, వాయిస్ టుడే న్యూస్: రాజ్యసభలో బీఆర్ఎస్ పక్ష నేతగా, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్‌గా నియమితులైన రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలం పెద్దాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం రాత్రి బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో పెద్దాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు వేల్పుల సురేష్, ఎలుకటి బాలరాజు, లకిడె శివరాం, బత్తిని వంశీగౌడ్, లింగంపల్లి అనిల్, గోనె దామోదర్, గోనె మధుకర్, వర్రె అనిల్ తదితరులు ఎంపీ రవిచంద్రను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాజ్యసభలో బీఆర్ఎస్ పక్ష నేతగా ఆయనకు లభించిన బాధ్యతలపై హర్షం వ్యక్తం చేసిన నాయకులు, పార్లమెంట్‌లో తెలంగాణ ప్రజల సమస్యలను సమర్థంగా ప్రస్తావిస్తూ రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణకు కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం ఎంపీ వద్దిరాజు రవిచంద్ర వారితో ఆప్యాయంగా మాట్లాడి, శుభాకాంక్షలు తెలిపిన పెద్దాపురం గ్రామ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు.



## శ్రీ అభయాంజనేయ స్వామి, పోచమ్మ దేవస్థానము" నూతన కమిటీ ఎన్నిక

కుత్బుల్లాపూర్ జులై 13(వాయిస్ టుడే ) 128 - చింతల్ డివిజన్ ఎన్ ఎల్ బి నగర్ శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానం మరియు పోచమ్మ దేవస్థానం నూతన కమిటీ సభ్యులు" పెట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పివిప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆలయ కమిటీ సభ్యులకు ముందుగా నా శు భాకాంక్షలు. ఆలయ అభివృద్ధిలో కమిటీ సభ్యులకు నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ వైస్ చైర్మన్ ఎం.బసవరాజ్, సలహాదారులు జేమ్స్, ఆకుల ప్రభాకర్ గుప్తా, ప్రెసిడెంట్ వేముల నాగరాజు గుప్తా, వైస్ ప్రెసిడెంట్ గుంజరి నరేష్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.వెంకటేష్, జనరల్ సెక్రెటరీ జి.క్రిష్ణ, ట్రెజరర్ వి.కిషోర్ కుమార్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## కైలాష్ హిల్స్ నూతన శివాలయంలో ప్రత్యేక పూజలు

### కొలన్ హన్మంత్ రెడ్డి హాజరు

కుత్బుల్లాపూర్ జులై 13(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం -- మహాదేవపురం మహాదేవపురం పరిధిలోని కైలాష్ హిల్స్ లో నూతనంగా నిర్మించిన శ్రీ శివాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి కాలనీ ప్రెసిడెంట్ సందేశ్ రెడ్డి, పీవీ రాజు ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్య సౌభాగ్యాలతో సుభిక్షంగా జీవించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు సిద్దనోల సంజీవరెడ్డి,గంగుల అంజలి యాదవ్ , రాంచేందర్ రెడ్డి జగదీశ్వర్ రెడ్డి,కృష్ణ రెడ్డి, నరేందర్ రెడ్డి,దేవేందర్ రెడ్డి, మహేష్ యాదవ్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వాయిస్ ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
మంగళవారం 14 జూలై 2026



## అంతర్జాతీయ సదస్సులో వక్తగా గీతం అధ్యాపకురాలు

### గోవాలో జరిగిన ఐసీటీ సదస్సులో పాల్గొన్న ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్

పటాన్ చెరు (వాయిస్ టుడే న్యూస్): హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఏఐఎంఎల్ అధ్యాపకురాలు ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్, గోవాలోని తాజ్ వివాంటాలో ఈనెల 9 నుంచి 11వ తేదీ వరకు జరిగిన 11వ అంతర్జాతీయ ఐసీటీ సదస్సు, అవార్డుల ప్రదానోత్సవంలో గీతం తరఫున ఆహ్వానిత వక్తగా పాల్గొన్నారు. ఈ విషయాన్ని సోమవారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించారు. వివిధ రంగాలలో స్మార్ట్, అనుసంధానిత, సుస్థిర పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐవోటీ) పరివర్తనాత్మక పాత్రను ప్రముఖంగా ప్రస్తావిస్తూ, ప్రొఫెసర్ పర్వేకర్ ఒక విశ్లేషణాత్మక ప్రసంగం చేసినట్టు తెలియజేశారు. సాంకేతిక ఆవిష్కరణల ద్వారా వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించడంలో ఐవోటీకి పెరుగుతున్న ప్రాముఖ్యతను ఈ ప్రసంగంలో నొక్కి చెప్పారన్నారు.

మూడు రోజుల పాటు జరిగిన ఈ అంతర్జాతీయ సదస్సు, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై చర్చించడానికి, ఆలోచనలను పంచుకోవడానికి, సహకార పరిశోధనలకు అవకాశాలను అన్వేషించడానికి ప్రముఖ విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు, విధాన రూపకర్తలు, ప్రభుత్వ ప్రతినిధులను ఒక చోట చేర్చిందని తెలిపారు. ఆవిష్కరణలను, సుస్థిర అభివృద్ధిని వేగవంతం చేయడంలో అంతర్విషయ పరిశోధన, బలమైన విద్యా-పరిశ్రమ భాగస్వామ్యాల ప్రాముఖ్యతను ఈ సదస్సు చాటిచెప్పిందన్నారు. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువ పరిశోధకులు, నిపుణుల అత్యాధునిక పరిశోధన కృషిని కూడా ప్రదర్శించినట్టు తెలియజేశారు. ప్రొఫెసర్ పర్వేకర్ భాగస్వామ్యం, నాణ్యమైన పరిశోధనను ప్రోత్సహించడం, ఆవిష్కరణలు పెంపొందించడం, వర్ధమాన సాంకేతికతలపై ప్రపంచ చర్చలకు దోహదపడటం పట్ల గీతం నిబద్ధతను ప్రతిబింబిస్తోందన్నారు. ఈ సదస్సుకు హాజరైన ప్రముఖులలో గోవా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ తొలి మహిళా అధ్యక్షురాలు ప్రతిమా గౌరీష్ ధోండ్; మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ఫర్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎంఏఐటీ) చైర్మన్, సలహాదారు, మెంటర్, అధ్యక్షుడు నితిన్ కుంకోలియంకర్; బెల్ గ్రేడ్ లోని సింగిడునమ్ విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్, ఏఐ ప్రాజెక్టు అధిపతి ప్రొఫెసర్ మిలన్ టూబా తదితరులు ఉన్నట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## జిల్లా కమిటీలో ఎన్నికైన పటాన్‌చెరు జర్నలిస్టులకు ఘన సన్మానం

### – సీనియర్ జర్నలిస్టులు రామారావు, అశ్వక్,రమేష్, రాజశేఖర్ ఆధ్వర్యంలో అభినందన సభ

పటాన్ చెరు (వాయిస్ టుడే న్యూస్) : టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సంగారెడ్డి జిల్లా నూతన కమిటీలో ఎన్నికైన పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన జర్నలిస్టులకు పటాన్ చెరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో సోమవారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ జర్నలిస్టులు రామారావు, ఆశ్వక్, రమేష్, రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి,మాజీ అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు అబ్దుల్ బాసిత్, జిల్లా జనరల్ సెక్రెటరీ రుమాండ్ల అనిల్ కుమార్,, జిల్లా ఉపాధ్యక్షుడు పర్చ శ్రీనాథ్, జిల్లా సంయుక్త కార్యదర్శి కే శ్రీనివాస్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా జనరల్ సెక్రెటరీ బసవేశ్వర్, జిల్లా సంయుక్త కార్యదర్శి భూపాల్ రెడ్డి, ఈసీ సభ్యులు సయ్యద్ మజీద్ అలీ, మైకోటి శ్రీనివాస్ లను నూతన కమిటీ సభ్యులను అభినందించారు. సంఘం బలోపేతానికి అంకితభావంతో పనిచేసి జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ... ప్రతి సమస్యలను పరిష్కరించే దిశగా సంఘం పనిచేస్తుందన్నారు. అక్కడేషన్ ఇళ్ల స్థలాల హెల్త్ కార్డుల సంబంధించి నటువంటి అన్నిటి పైన ప్రభుత్వానికి తెలియపరిచే విధంగా రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీకి మనందరి సమస్యలను తెలియపరుస్తానన్నారు.త్వరలో జర్నలిస్ట్ ల కు వృత్తి నైపుణ్య శిక్షణ ఇచ్చేలా కార్యాచరణ ఉంటుందన్నారు. జర్నలిస్ట్ లు సంఘటీతంగా ఉండాలన్నారు. బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, తమపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వంతో పాటు సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సంక్షేమం, వృత్తి హక్కుల పరిరక్షణ కోసం అంకితభావంతో పనిచేస్తామని చెప్పారు. ప్రతి జర్నలిస్టుకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) అండగా నిలుస్తూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సభ్యుల సహకారంతో సంగారెడ్డి జిల్లా కమిటీని రాష్ట్రంలోనే ఆదర్శ కమిటీగా తీర్చి దిద్దేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తామని పేర్కొన్నారు.సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సీనియర్ జర్నలిస్టుల రామారావు, రమేష్, అశ్వక్, రాజశేఖర్ లు సంఘ సభ్యులందరికీ సన్మానితులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు, సభ్యులు, స్థానిక జర్నలిస్టులు పాల్గొన్నారు.

## నాగారం డివిజన్ ప్రజలందరు సర్‌లో పాల్గొనాలి: కాంగ్రెస్ పార్టీ

నాగారం, జూలై 13:-(వాయిస్ టుడే): ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియ త్వరలో ముగియనున్నందునఎన్యూమరేషన్ ఫార్మ్‌లు తీసుకున్న ప్రతి ఒక్కరూ వెంటనే వాటిని పూర్తి చేసి సంబంధిత బీఎల్‌ఓలకు అందజేయాలని నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విజ్ఞప్తి చేసారు. మీరు తీసుకున్న ఎన్యూమరేషన్ ఫార్మ్ పైభాగంలోనే మీ బీఎల్‌ఓ పేరు మరియు ఫోన్ నంబర్ ఉంటాయని, కాబట్టి సంబంధిత బీఎల్‌ఓను సంప్రదించి, మీరు నింపిన ఫార్మ్‌లను రెండు రోజుల్లోపు తప్పనిసరిగా సమర్పించండి. ఒకవేళ మీరు ఇంకా ఫార్మ్ తీసుకోకపోయినా లేదా మీ ఓటు ఏ బూత్‌లో ఉందో తెలియకపోయినా, వెంటనే ఈసిఐ నెట్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని, సెర్చ్ యువర్ నేమ్ ఇన్ ఓటర్ లిస్ట్ ఆప్షన్‌ను క్లిక్ చేయాలన్నారు. అందులో మీ ఇపిక్ నెంబర్ (ఓటర్ ఐడి నెంబర్) లేదా ఇతర వివరాలను నమోదు చేస్తే మీ బూత్ నంబర్ మరియు సంబంధిత బీఎల్‌ఓ వివరాలు తెలుస్తాయని వివరించారు. ఆ తర్వాత మీ బీఎల్‌ఓను సంప్రదించి ఎన్యూమరేషన్ ఫార్మ్‌ను తీసుకొని, పూర్తిగా నింపి రెండు రోజుల్లోపు సమర్పించాలని కోరారు. ఫార్మ్‌ను సమర్పించని పక్షంలో మీ ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉంది. కాబట్టి ప్రతి ఓటరు, ప్రతి కుటుంబం ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలని, తమ ఓటు హక్కును కాపాడుకోవాలని మనవి చేస్తున్నాము.

# మేడ్చల్ నియోజకవర్గంలో జరిగే సంక్షేమ,అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

### సీఎం రేవంత్ రెడ్డి గారి ప్రజా పాలన గురించి వివరించండి

### పార్టీ శ్రేణులతో మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ (జంగయ్య) యాదవ్



నాగారం, జూలై 13:-(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా మేడ్చల్ నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ (జంగయ్య) యాదవ్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమం అన్ని వర్గాల ప్రజలకు అందుతుందన్నారు. మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని మేడ్చల్ డివిజన్ కు చెందిన కనకాల శివ కుమార్ (బిపిటి రాజు)కి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియామక పత్రాన్ని మేడ్చల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నడికొప్పు నాగరాజు (చాపరాజు) ముదిరాజ్, కిష్టాపూర్ పూడూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొయ్యపల్లి మల్లేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ (జంగయ్య) యాదవ్. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏ ఒక పేద కుటుంబానికి ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు. కానీ సీఎం రేవంత్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టిన రోజు నుంచి నేటి వరకు రేషన్ కార్డుల పంపిణీ నిరంతరంగా సాగుతుందన్నారు.దీంతో లక్షల మంది పేదలు లబ్ధిపొందుతున్నట్టుగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ కుమార్ యాదవ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు మహమ్మద్ అయూబ్ ఖాన్ (యూసుఫ్), మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేగు రాజు కురుమ, మేడ్చల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నడికొప్పు నాగరాజు (చాపరాజు) ముదిరాజ్, కిష్టాపూర్ పూడూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొయ్యపల్లి మల్లేష్ గౌడ్, మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యులు వెంకట్ రాంరెడ్డి, మేడ్చల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ జాకట దేవరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోనె మహేందర్ రెడ్డి, నడికొప్పు రంజిత్ ముదిరాజ్, సింగరేణి పోచయ్య, సద్ది సుదర్శన్ రెడ్డి, పాలకుర్తి రాఘవేందర్ గౌడ్, సద్ది ప్రకాష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## నాగారం డివిజన్‌లో సమస్యలు పరిష్కరించాలి: డిప్యూటీ కమిషనర్

### ఘట్‌కేసర్ సర్కిల్, ఎంఎంసీకి వినతిపత్రం

నాగారం, జూలై 13:-(వాయిస్ టుడే): నాగారం డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించి, గత వినతిపత్రాలపై తీసుకున్న చర్యల వివరాలను లిఖితపూర్వకంగా తెలియజేయాని నాగారం తెలంగాణ రాజ్యాధికారం పార్టీ నాయకులు అందజేసారు. నాగారం డివిజన్ ప్రజల తరఫున ఈ వినతిపత్రాన్ని సమర్పిస్తున్నామని. గతంలో ప్రజావాణి ద్వారా మరియు సంబంధిత అధికారులకు అనేకసార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ, ఇప్పటికీ అనేక సమస్యలు పరిష్కారం కాలేదని. అలాగే గతంలో సమర్పించిన ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలు కూడా తెలియజేయాలని వారు కోరారు. కాగా క్రింద సూచించిన సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని కోరుతున్నారు.

నాగారం--ధమ్మాయిగూడ ప్రధాన రహదారి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి గుంతలను తొలగించి ప్రమాదాలను నివారించాలి. శిథిలావస్థలో ఉన్న ప్రజా మూత్రశాలలను పునరుద్ధరించి, గత ఫిర్యాదుపై తీసుకున్న చర్యల వివరాలను లిఖితపూర్వకంగా తెలియజేయాలి. డ్రైనేజీ, మురుగునీటి పారుదల సమస్యలను పరిష్కరించాలి. అంతర్గత రహదారులు, వీధి దీపాలు, తాగునీటి లీకేజీలు, చెత్త సేకరణ, ఫాగింగ్, ప్రమాదకర మ్యాన్ హోల్స్ వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలి. గతంలో ప్రజావాణి ద్వారా సమర్పించిన అన్ని వినతిపత్రాలపై తీసుకున్న చర్యల పూర్తి వివరాలను లిఖితపూర్వకంగా అందించాలని వారు కోరారు. పై సమస్యలపై నిర్దిష్ట గడువుతో చర్యలు తీసుకొని, వాటి పురోగతిని మాకు లిఖితపూర్వకంగా తెలియజేయాలని వారు కోరుతున్నారు. లేనిపక్షంలో సమాచార హక్కు చట్టం మరియు ఇతర చట్టబద్ధ మార్గాల ద్వారా న్యాయం కోరాల్సి వస్తుందన్నారు.



## ప్రతి ఒక్క రెస్టారెంట్, షాపింగ్ మాల్‌లో సి సి కెమేరాలు తప్పనిసరి

నాగారం, జూలై 13:-(వాయిస్ టుడే): కీసర ప్రధాన కూడలిలో ఉన్న అంజనాస్ కిచెన్ రెస్టారెంట్ లో సి సి కెమరాలను సోమవారం జవహర్ నగర్ ఎసిపి చక్రపాణి ప్రారంభించారు. అనంతరం అట్టి ఎనిమిది సి సి కెమేరాలను కీసర పోలీస్ స్టేషన్ కి జియో ట్యాగ్ చేయడం జరిగింది. ఈ సంధర్బంగా ఎసిపి చక్రపాణి మాట్లాడుతూ రద్దీ ఉన్న ప్రాంతాల్లో రెస్టారెంట్స్ కానీ షాపింగ్ మాల్స్ లో సి సి కెమేరాలు తప్పని సరి ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలాగే ప్రతి కెమెరాను జియో ట్యాగ్ కూడా చేయించుకోవడం తప్పనిసరి అన్నారు.పని చేసే కార్మికుల వివరాలు సైతం మీ సురక్ష యాప్ లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కీసర సిఐ అర్కపల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగడ్డలో ఫార్చ్యూన్ హోండా బిగ్‌వింగ్ ప్రత్యేక షోరూమ్ & వర్క్‌షాప్ ప్రారంభం



జూబ్లీహిల్స్ 13 జులై (వాయిస్ టుడే ) హోండా మోటార్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా (HMSI) ప్రీమియం రిటైల్ నెట్‌వర్క్ ఫార్చ్యూన్ హోండా బిగ్‌వింగ్ హైదరాబాద్‌లోని ఎర్రగడ్డలో తన కొత్త ప్రత్యేక షోరూమ్ ఓ వర్క్‌షాప్‌ను సోమవారం ఘనంగా ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ఐ సీనియర్ మేనేజర్ (డీలర్ డెవలప్‌మెంట్) టికేంద్ర ప్రతాప్ సింగ్, ఏరియా సర్వీస్ ఇన్‌చార్జ్ హరీష్ హవాజీ దీపప్రజ్వలన చేసి షోరూమ్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఫార్చ్యూన్ హోండా బిగ్‌వింగ్ డైరెక్టర్లు నిరవ్ మోదీ, ఆశిష్ మోదీ, సీఈఓ పీటర్ పాల్, సీఎఫ్ఓ రవి ప్రకాశ్, జోనల్ మేనేజర్ (సర్వీస్) ఆశిష్ కుమార్ మిశ్రా, బిగ్‌వింగ్ సేల్స్ మేనేజర్ మొయిజ్ బషీరుద్దీన్, సర్వీస్ మేనేజర్ జగదీష్ బాబుతో పాటు ఇతర అధికారులు, వినియోగదారులు, ద్విచక్ర వాహన ప్రియులు పాల్గొన్నారు.ఎర్రగడ్డలోని మెట్రో పిల్లర్ నం. A-975 ఎదురుగా ఏర్పాటు చేసిన ఈ ప్రీమియం షోరూమ్‌లో CB350 Hµness, CB350RS, CB350C, NX500, XL750 Transalp, Hornet 750 వంటి హోండా ప్రీమియం మోడళ్లు అందుబాటులో ఉన్నాయి. ఆధునిక సర్వీస్ వర్క్‌షాప్, అత్యాధునిక డయాగ్నస్టిక్ పరికరాలు, శిక్షణ పొందిన సాంకేతిక నిపుణులు, టెస్ట్ రైడ్, ఫైనాన్స్, ఇన్సూరెన్స్ సదుపాయాలు కూడా వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి.ఈ సందర్భంగా ఫార్చ్యూన్ హోండా ప్రతినిధి మాట్లాడుతూ, "హైదరాబాద్‌లో ప్రీమియం మోటార్‌సైక్లింగ్ అనుభవాన్ని మరింత చేరువ చేయడమే మా లక్ష్యం. అత్యుత్తమ విక్రయాలు, సేవలు, అమ్మకాల అనంతర సేవలను అందిస్తూ తెలంగాణలో మా ప్రీమియం నెట్‌వర్క్‌ను మరింత విస్తరిస్తున్నాం" అని తెలిపారు. 300 సీసీకి పైబడిన హోండా ప్రీమియం మోటార్‌సైకిళ్ల విక్రయాలు, సేవల కోసం రూపొందించిన హోండా బిగ్‌వింగ్ వినియోగదారులకు ప్రపంచ స్థాయి కొనుగోలు అనుభవం, నాణ్యమైన సేవలు, జెన్యూయిన్ యాక్సెసరీస్ మరియు రైడింగ్ కమ్యూనిటీ కార్యక్రమాలను అందిస్తోంది.

## ఎస్ ఐ ఆర్ ప్రోగ్రాం పాల్గొన్న ఎస్ ఐ ఆర్ ప్రోగ్రాం లో పాల్గున్న ఇంచార్జ్ బ్రాహ్మణ కమిటీ చైర్మన్ శ్రీనివాసరావు

జూబ్లీహిల్స్ 13 జులై (వాయిస్ టుడే ): సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ విస్తృతంగా పర్యటించి ాౡ= ఫార్మ్స్ త్వరగా బి ఎల్ ఓ లకు అప్పజెప్పాలని ప్రతి ఎస్ఐఆర్ ఫారం ను నింపే ముందు ఎలాంటి మిస్టేక్ లేకుండా చాలా జాగ్రతగ నింపాలని అన్నారు ఒక వేల ఏదైనా సందేహం ఉంటే కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఏ లను సంప్రదించాలని వారు మీకు సహాయం చేయడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు అని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





## ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదలకు డిమాండ్

### నేడు రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల బంద్‌కు ఏబీవీపీ పిలుపు

సికింద్రాబాద్, జూలై 13 (వాయిస్ టుడే ప్రతినిధి): ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 14న రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల బంద్‌కు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) పిలుపునిచ్చింది. జూనియర్ కళాశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్, అన్‌ఎయిడెడ్ కళాశాలలు బంద్‌లో పాల్గొనాలని ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు జీవన్ కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలను విడుదల చేయకుండా విద్యార్థులపై ఆర్థిక భారం మోపుతోందని జీవన్ ఆరోపించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని బలహీనపరిచే ప్రయత్నాలను ఏబీవీపీ వ్యతిరేకిస్తుందని అన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, కళాశాల యాజమాన్యాలు జూలై 14న నిర్వహించే కళాశాలల బంద్‌కు మద్దతు తెలిపి విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో హెల్త్ కార్డులివ్వాలి**

**జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల మంజూరు వెంటనే ప్రారంభించాలి**

**జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులివ్వాలి**

**టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర యాక్టింగ్ ప్రెసిడెంట్ పి రాంచందర్**

**సీఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకోవాలి**

**హెచ్ యూజే అధ్యక్షుడు అరుణ్ కుమార్**

**హైదరాబాద్ కలెక్టరేట్ వద్ద జర్నలిస్టుల నిరసన**




సికింద్రాబాద్, జులై 13 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజెఎఫ్) రాష్ట్ర యాక్టింగ్ ప్రెసిడెంట్ పి రాంచందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని సీఎం ప్రకటించినప్పటికీ, ఆ ప్రక్రియ ముందుకు సాగటంలేదని అన్నారు. ఇండ్ల స్థలాల మంజూరుకు సంబంధించి మంత్రివర్గ ఉప సంఘానికి స్పష్టమైన ఆదేశాలివ్వాలని సీఎంను కోరారు. టి డబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం హెచ్ యు జే ఆధ్వర్యంలో హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయం ముందు జర్నలిస్టులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ జితేందర్ రెడ్డి, డీఆర్వో నారాయణని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర యాక్టింగ్ ప్రెసిడెంట్ రాంచందర్ మాట్లాడుతూ... నిబంధనల పేరుతో అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదని అన్నారు. అర్హత ఉంటే నిబంధనలను సడలించైనా అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. సబ్ కమిటీ పేరుతో కాలయాపన జరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. హెచ్ యూజే అధ్యక్షులు బి అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగుల తరహాలోనే జర్నలిస్టులకు ఆరోగ్య కార్డులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల విషయంలోనూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకుని పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. హెచ్ యూజే కార్యదర్శి బి జగదీశ్వర్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇచ్చిన ఆర్టీసీ బస్ పాస్ లకు సంబంధించి 1/3 ఫేర్ పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని చెప్పారు. టోల్ చార్జీలు, సెస్ పేరుతో జర్నలిస్టులపై అదనపు భారం పడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్సుల్లో జర్నలిస్టులకు ఉచిత ప్రయాణం కల్పించాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఇప్పటికే అమలవుతున్న రాష్ట్రాల్లో అధ్యయనం చేయాలని సూచించారు. హైదరాబాద్ లో పని చేస్తున్న జర్నలిస్టులకు మెట్రో రైలులో ఉచిత ప్రయాణం కల్పించాలని కోరారు. హెచ్ యూజే వర్కింగ్ ప్రెసిడెంట్ గండ్ర నవీన్, కోశాధికారి బి రాజశేఖర్ మాట్లాడుతూ. జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి వాటిని పరిష్కరించాలని అన్నారు. ఈనెల 15న హైదరాబాద్ లో ఐ అండ్ పీఆర్ కమిషనర్ కార్యాలయం వద్ద నిర్వహించే మహా ధర్నాకు రాష్ట్రం నలుమూలల నుంచి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. డీజేఎఫ్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మస్తాన్ మాట్లాడుతూ జర్నలిస్టులకు అక్రిడీటేషన్ల జారిలో నిర్లక్ష్యం సరికాదన్నారు. హెచ్ యూజే - టీడబ్ల్యూజేఎఫ్ కార్యక్రమాలకు డీజేఎఫ్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె నిరంజన్, జాతీయ కౌన్సిల్ సభ్యులు చిట్యాల మధుకర్, హెచ్ యూజే ఉపాధ్యక్షులు బి దామోదర్, పీ సర్వేశ్వర్ రావు, ఎం రమేష్, జీ వీరేష్, ఎస్ రమేష్, బి కాలేబ్, జీ రేణయ్య, సహాయ కార్యదర్శులు ఎం జీవన్ రెడ్డి, ఎస్ మాధవరెడ్డి, పి లక్ష్మణ్ రావు, కార్యవర్గ సభ్యులు కె లలిత, పీ విజయ, టీ రాజేష్ కుమార్ , బస్వరాజు, రాజశేఖర్, వెంకట్, వినోద్ రావు తదితరులు పాల్గొన్నారు.



## ఈఎస్ఐ నర్సింగ్ పోస్టింగ్‌లు వెంటనే ఇవ్వాలి: ఎంపీ ఆర్. కృష్ణయ్య

నాచారం (వాయిస్ టుడే):నాచారం ఈఎస్ఐ ఆస్పత్రిలో పోస్టింగ్‌ల కోసం నెలలుగా ఎదురుచూస్తున్న నర్సింగ్ అభ్యర్థులు సోమవారం ధర్నాకు దిగారు. ఎంపిక ప్రక్రియ పూర్తయి చాలాకాలం గడిచినా నియామక ఉత్తర్వులు జారీ చేయకపోవడంతో తీవ్ర అన్యాయం జరుగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ధర్నాకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్. కృష్ణయ్య మద్దతు ప్రకటించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టింగ్‌ల జాప్యం వల్ల అభ్యర్థులు సీనియారిటీతో పాటు నెల రోజుల వేతనాన్ని కూడా కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగంపై నమ్మకంతో ప్రైవేట్ ఉద్యోగాలు వదిలిన పలువురు అభ్యర్థులు ప్రస్తుతం ఆర్థిక, కుటుంబ పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.పోస్టింగ్ ఎక్కడ, ఎప్పుడు ఇస్తారనే అంశాలపై స్పష్టత లేకపోవడంతో అభ్యర్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎలాంటి ఆలస్యం లేకుండా పోస్టింగ్ ఉత్తర్వులు జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారంలోపు పోస్టింగ్‌లు ఇస్తామని అధికారులు హామీ ఇచ్చారని, ఆ హామీ అమలు కాకపోతే సోమవారం నుంచి ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని అభ్యర్థులు హెచ్చరించారు. ఉద్యమానికి బీసీ సంఘాలు, ప్రజా సంఘాలు కూడా మద్దతు ఇస్తాయని తెలిపారు.ఎంపికై కూడా విధుల్లో చేరలేక నిరీక్షిస్తున్న నిరుద్యోగుల పరిస్థితిని ప్రభుత్వం అర్థం చేసుకుని తక్షణమే పోస్టింగ్‌లు ఇవ్వాలని ఆర్. కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ రాందేవ్‌తో పాటు పలువురు అభ్యర్థులు, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుల సేవలు ప్రశంసనీయం

**ఆర్ఎంపీల సంఘ భవనానికి రూ.10 లక్షలు మంజూరు**

**ఆర్ఎంపీ నూతన కమిటీల ప్రమాణ స్వీకారోత్సవంలో మేయర్ కొలగాని శ్రీనివాస్ వెల్లడి**




కరీంనగర్,జూలై 13(వాయిస్ టుడే); ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆర్ఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్,కరీంనగర్ జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తొలి వైద్య సేవలు అందించేది ఆర్ఎంపీలేనని అన్నారు.అర్ధరాత్రి అయినా, అత్యవసర పరిస్థితులు వచ్చినా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రాథమిక చికిత్స అందిస్తూ ఎన్నో ప్రాణాలను కాపాడుతున్నారని కొనియాడారు. వైద్య సేవలతో పాటు సామాజిక బాధ్యతను కూడా నిర్వర్తిస్తూ గ్రామీణ ఆరోగ్య వ్యవస్థకు ఆర్ఎంపీలు వెన్నెముకగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.కరోనా మహమ్మారి సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు వైద్య సేవలు అందించిన ఆర్ఎంపీల సేవలు చిరస్మరణీయమని ఆయన ప్రశంసించారు.ఆర్ఎంపీ సంఘం సొంత భవన నిర్మాణానికి మున్సిపల్ సాధారణ నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.అవసరమైతే భవిష్యత్తులో మరో రూ.10 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్లు హామీ ఇచ్చారు.ఆర్ఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్‌కు ఎల్లప్పుడూ తమ పూర్తి సహకారం ఉంటుందని, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ సహకారంతో సంఘం అభివృద్ధికి అవసరమైన అన్ని విధాలుగా అండగా ఉంటామని మేయర్ తెలిపారు.

# పాఠశాలలు కళాశాలల బంద్‌లపై విద్యార్థి సంఘాలు పునరాలోచించాలి: మెట్టు శ్రీధర్ ఆవేదన



పటాన్ చెరు (వాయిస్ టుడే): విద్యార్థుల హక్కుల సాధన కోసం, ఫీజుల రీఇంబర్స్‌మెంట్ మరియు విద్యాసంస్థల్లో మెరుగైన వసతుల కల్పన వంటి న్యాయమైన డిమాండ్ల కోసం విద్యార్థి సంఘాలు పోరాడటాన్ని స్వాగతిస్తున్నామని, అయితే అందుకోసం తరచూ 'విద్యాసంస్థల బంద్'కు పిలుపునిస్తూ విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే సంస్కృతిపై ఆయా సంఘాల నాయకులు పునరాలోచించుకోవాలని తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవభారత్ నిర్మాణ్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్ హితవు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని కీలక అంశాలను లేవనెత్తారు:

విద్యా సమయం వృథా: ఇప్పటికే విపరీతమైన ఎండల కారణంగా పాఠశాలలు ఆలస్యంగా ప్రారంభమయ్యాయని, భవిష్యత్తులో వర్షాలు, ఇతర సామాజిక, రాజకీయ కారణాల వల్ల విద్యాసంస్థలు మూతపడే అవకాశాలు ఉంటాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో చిన్న విషయాలకే బంద్‌లు ప్రకటించడం వల్ల విద్యార్థులు తమ అమూల్యమైన విద్యా దినాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులపై ఆర్థిక భారం: రెక్కాడితే గాని డొక్కాడని సామాన్యుడి నుండి మధ్యతరగతి కుటుంబాల వరకు, తల్లిదండ్రులు ఎంతో కష్టపడి వేలాది రూపాయల ఫీజులు చెల్లించి పిల్లలను చదివిస్తున్నారని, ఇలా తరచూ బంద్‌లు చేయడం వల్ల వారి కష్టం వృథా అవుతోందని పేర్కొన్నారు. బంద్ రోజుల్లో పిల్లలు ఇళ్లవద్ద ఉండి చదువుకునే వాతావరణం ఉండదని, దీనివల్ల అంతిమంగా నష్టపోయేది విద్యార్థులేనని స్పష్టం చేశారు.

యాజమాన్యాలకు లాభం, విద్యార్థులకే నష్టం: విద్యాసంస్థల బంద్ వల్ల ప్రభుత్వాలపై కానీ, ప్రైవేటు యాజమాన్యాలపై కానీ ఎలాంటి ఒత్తిడి పడదని, పైగా ఆ రోజుకు సంబంధించిన విద్యుత్, ఇంధనం వంటి నిర్వహణ ఖర్చులు మిగిలి యాజమాన్యాలకే లాభం చేకూరుతుందని శ్రీధర్ విశ్లేషించారు. డిజిటల్ యుగంలో ఆధునిక నిరసనలు: ప్రస్తుత సాంకేతిక (డిజిటల్) యుగంలో ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడానికి విద్యావ్యవస్థను స్తంభింపజేయడమే ఏకైక మార్గం కాదన్నారు. చదువుకు ఎటువంటి ఆటంకం కలగకుండా, సాంకేతికతను వాడుకుంటూ కొత్త పద్ధతుల్లో నిరసనలు తెలిపి డిమాండ్లను సాధించుకునేలా విద్యార్థి సంఘాలు అప్‌డేట్ కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజకీయ పార్టీల అనుబంధ సంఘాలుగా మారి, ఒకరోజు ఒక సంఘం, మరోరోజు ఇంకో సంఘం పోటీపడి బంద్‌లు ప్రకటించడం వల్ల విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకున్నట్లవుతుందని, కాబట్టి విద్యార్థి లోకం ప్రయోజనాలను ఆశించి ఇకనైనా ఈ 'బంద్ సంస్కృతి'కి స్వస్తి పలకాలని మెట్టు శ్రీధర్ విద్యార్థి సంఘాల నాయకులను కోరారు.

**డా. బి.ఎస్. రావు గారి 3వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు**

దూరదృష్టి గల విద్యావేత్త, వ్యవస్థాపకులు డా. బి.ఎస్. రావు గారి 3వ వర్ధంతి సందర్భంగా అమీర్‌పేట్ 1వ శాఖలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డా. బి.ఎస్. రావు గారి సేవలను స్మరించుకుంటూ, ఆయన విద్యాభివృద్ధికి చేసిన విశిష్ట కృషి, నాయకత్వం, ఉన్నత విలువలు నేటికీ అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ, విద్యారంగంలో మరింత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వర్ధంతి సందర్భంగా చిత్రలేఖన పోటీ, వ్యాసరచన పోటీ, అలాగే "ఐతీ. దీ.నా. =ూూ" పేరుతో సృజనాత్మక రూపకల్పన కార్యక్రమాలు నిర్వహించి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

## సెప్టెంబర్ రెండో వారంలో ఓయూ 85వ స్నాతకోత్సవం

సికింద్రాబాద్, జూలై 13 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ) 85వ స్నాతకోత్సవాన్ని సెప్టెంబర్ రెండో వారంలో ఓయూ క్యాంపస్‌లోని ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించనున్నట్లు ఓయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులు, పీహెచ్‌డీ పరిశోధకులకు డిగ్రీలు, గోల్డ్ మెడల్స్ ప్రదానం చేయనున్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి మాట్లాడుతూ స్నాతకోత్సవ ఏర్పాట్లు జరుగుతున్నాయని, డిగ్రీలు, గోల్డ్ మెడల్స్‌కు సంబంధించిన నమోదు ప్రక్రియ వివరాలను త్వరలో విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో వెల్లడిస్తామని తెలిపారు. పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ బి. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన అభ్యర్థులకు అధికారిక నోటిఫికేషన్లు జారీ చేసి, నిర్దేశిత గడువులోపు దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచించారు. "విజయాల వేడుక -- భవిష్యత్తుకు స్ఫూర్తి" అనే అంశంతో ఈ స్నాతకోత్సవం నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయం తెలిపింది.




## సికింద్రాబాద్ జెఐసిఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**31 యూనిట్ల రక్తం సేకరణ**

సికింద్రాబాద్, జూలై 13 (వాయిస్ టుడే ప్రతినిధి): అంతర్జాతీయ మానవ విధుల దినోత్సవం సందర్భంగా జేసీఐ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో, రెడ్‌క్రాస్, అర్థశాస్త్ర ఐఏఎస్ అకాడమీ సహకారంతో రక్తదాన శిబిరం,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన దాతలు మొత్తం 31 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు.రక్తదానానికి ముందు వైద్యుల పర్యవేక్షణలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అనంతరం అవసరమైన వైద్య సేవలు అందించారు. ఒక యూని ట్ రక్తం ముగ్గురు ప్రాణాలను కాపా డగలదనే సందేశాన్ని నిర్వాహకులు ప్రజలకు వివరించారు.రక్తదా తలు,వాలంటీర్లు,స్థానికులకుఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించా రు. అలాగే అంతర్జాతీయ మానవ విధుల దినోత్సవం ప్రాముఖ్యత, స్వచ్ఛంద రక్తదానం అవసరంపై అవగాహన కల్పించారు. కార్య క్రమం విజయవంతం కావడానికి సహకరించిన రెడ్‌క్రాస్ బృందం, వైద్యులు, రక్తదాతలు, జేసీఐ సభ్యులకు జేసీఐ సికింద్రాబాద్ ప్యారడైజ్ అధ్యక్షురాలు జేఎఫ్ఎం శిల్ప లింగా కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో జేసీఐ సభ్యులు, రక్తదాతలు, రెడ్‌క్రాస్ వైద్య బృందం, అర్థశాస్త్ర ఐఏఎస్ అకాడమీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## సనాతన ధర్మ పరిరక్షణ ప్రతి హిందువు బాధ్యత

**- అమీన్పూర్ బీజేపీ మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్.**

పటాన్ చెరు (వాయిస్ టుడే): పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని జిన్నారం, అమీన్పూర్ మండలాల్లో నిర్వహించిన పలు ఆధ్యాత్మిక, సామాజిక శుభకార్యాలలో అమీన్పూర్ బీజేపీ మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ పాల్గొన్నారు. జిన్నారం మండలం సోలక్పల్లి ఇమామ్‌నగర్ గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ--పోచమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమీన్పూర్ మండలం కిష్టారెడ్డిపేట్ గ్రామంలో శ్రీ సిద్ధేశ్వర్ పంతులు ఏర్పాటు చేసిన గోశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని గోమాతకు పూజలు చేసి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ, "సనాతన ధర్మం ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప జీవన విధానం. దేవాలయాలు, గోశాలలు మన సంస్కృతికి జీవనాడులు. ధర్మ పరిరక్షణ, గో సంరక్షణ ప్రతి హిందువు బాధ్యత. భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ సనాతన ధర్మ పరిరక్షణకు, భారతీయ సంస్కృతి వికాసానికి అంకితభావంతో పనిచేస్తోంది. ప్రతి ఒక్కరూ ధర్మాన్ని ఆచరిస్తూ భావితరాలకు మన సంస్కృతి, సంప్రదాయాలను అందించాలి" అని పిలుపునిచ్చారు. అనంతరం అమీన్పూర్ మండలం పటేల్‌గూడా సిద్ధార్థ కాలనీలో మిత్రుడు నాగరాజ్ కుమార్తె శారీ (హాఫ్‌సారీ) వేడుకలో పాల్గొని కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "కుమార్తెలు కుటుంబానికి గర్వకారణం. మన సంప్రదాయాలను ప్రతిబింబించే ఇటువంటి శుభకార్యాలు కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేస్తాయి. నాగరాజ్ కుటుంబం ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, కుమార్తె ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హృదయ పూర్వకంగా ఆకాంక్షిస్తున్నాను" అన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## డా. బి.ఎస్. రావు గారి 3వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

13 జులై (వాయిస్ టుడే ): దూరదృష్టి గల విద్యావేత్త, వ్యవస్థాపకులు డా. బి.ఎస్. రావు గారి 3వ వర్ధంతి సందర్భంగా అమీర్‌పేట్ 1వ శాఖలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డా. బి.ఎస్. రావు గారి సేవలను స్మరించుకుంటూ, ఆయన విద్యాభివృద్ధికి చేసిన విశిష్ట కృషి, నాయకత్వం, ఉన్నత విలువలు నేటికీ అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ, విద్యారంగంలో మరింత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వర్ధంతి సందర్భంగా చిత్రలేఖన పోటీ, వ్యాసరచన పోటీ, అలాగే "ఐతీ. దీ.నా. =ూూ" పేరుతో సృజనాత్మక రూపకల్పన కార్యక్రమాలు నిర్వహించి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

వాయిస్
హైదరాబాద్
మంగళవారం 14 జూలై 2026



## సర్-2026 కార్యక్రమంలో భాగంగా గాంధీ కుట్టర్ బూత్ నెం.18లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు

నారాయణగూడ, జూలై 13: ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్-2026) కార్యక్రమంలో భాగంగా సోమవారం బూత్ నెం.18, గాంధీ కుట్టర్‌లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ, మార్గదర్శకాలు అందించబడినాయి. ఈ బూత్ పరిధిలో మొత్తం 1,215 ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేయగా, ఇప్పటివరకు 240 నింపిన ఫారాలు తిరిగి స్వీకరించబడ్డాయి. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. బీజేపీ తరపున కేశబోయిన శ్రీధర్, కాంగ్రెస్ తరపున జ్ఞానేశ్వర్, బీఆర్ఎస్ తరపున వంశీ పాల్గొని ప్రక్రియను పరిశీలించారు. బూత్ లెవల్ ఆఫీసర్ (బీ ఎల్ ఓ) శ్రీమతి ఐలమ్మ ఓటర్లకు అవసరమైన వివరాలు అందిస్తూ ఫారాల స్వీకరణను నిర్వహించారు. కార్యక్రమాన్ని ఈ ఆర్ ఓ శ్రీ ఎన్. శంకర్, ఏ ఈ ఆర్ ఓ శ్రీమతి పుష్పా ఠాకూర్, సూపర్వైజర్ శ్రీ ఎం. అనిల్ కుమార్, బీ ఎల్ ఓ సూపర్వైజర్ శ్రీ ఎం.డి. ఫర్హాన్ ఫరూఖీ సందర్శించి, సర్ కార్యక్రమం పురోగతిని పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. ఓటర్లందరూ తమ ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేసి నిర్ణీత గడువులోగా సమర్పించి ఓటరు జాబితా సవరణ ప్రక్రియకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.



## తెలంగాణలో జనసేన బలోపేతానికి కృషి చేయాలి
### రాష్ట్ర నాయకుడు ఆరే మహేందర్

హైదరాబాద్ (వాయిస్ టుడే) : తెలంగాణలో జనసేన పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు బలోపేతం చేయాలని పార్టీ రాష్ట్ర నాయకుడు ఆరే మహేందర్ పిలుపునిచ్చారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థలైన జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించుకోవాలని, యువత జనసేన పార్టీ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని అన్నారు. బీసీ వర్గాలంతా ఏకమై జనసేనకు మద్దతు ఇస్తే, తెలంగాణకు బీసీ ముఖ్యమంత్రిని అందించే అవకాశం ఉందని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. బీసీల రాజకీయ సాధికారత కోసం జనసేనను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి జనసైనికుడిపై ఉందన్నారు.

అలాగే రాబోయే గ్రేటర్ హైదరాబాద్, వరంగల్, సిద్దిపేట, ఖమ్మం మున్సిపల్ ఎన్నికల్లో జనసేన అభ్యర్థులను గెలిపించేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామాలు, మండలాలు, జిల్లాల్లో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజల్లోకి వెళ్లాలని, అప్పుడే పార్టీపై ప్రజల్లో విశ్వాసం పెరిగి ఎన్నికల్లో విజయం సాధించగలమని ఆరే మహేందర్ అన్నారు.ద

## పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు

ముషీరాబాద్, జూలై 13: నులిపురుగులను నివారించి పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుదామని ముషీరాబాద్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మనోజ్ రెడ్డి పిలుపునిచ్చారు. నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం ఆస్పత్రిలో పిల్లలకు ఆయన ఆల్బెండజోల్ మాత్రలను వేశారు.

## కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు
### జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్



హైదరాబాద్, జులై 13: రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన అస్త వ్యస్థంగా తయారైందని రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ ఆరోపించారు. సోమవారం కాచిగూడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రం లోని రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలకు కనీస వసతులను కల్పించడంలో సీఎం పూర్తిగా విఫలమైనాడని, నరూర్ నగర్ లోని బాలికల హాస్టళ్ల దుస్తితే నిదర్శనమని ధ్వజమెత్తారు. హాస్టల్లో ఉంటున్న విద్యార్థులకు మంచినీరు, మరుగుదొడ్లు, భోజన వసతులను కల్పించడంలో ప్రభుత్వం చేతులెత్తేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత విధానాలను ప్రజాక్షేత్రంలో ఎండగడుతామని, నిరుద్యోగులకు యేడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని, దానికితోడు నిరుద్యోగ భృతి ఇస్తామని మోసం చేయడమే కాకుండా బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల శాశ్వతంగా విద్యను దూరం చేయడం కోసమే ఫీజు రియంబర్స్మెంట్ పథకానికి తూట్లు పొడుస్తూ యాజమాన్యాలకు ప్రభుత్వం కొమ్ము కాస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పి. కృష్ణ, భూషన్ భాస్కర్, ముత్యాల్ రావు, ప్రశాంత్ నిమ్కర్, సత్యపాల్ సింగ్, ప్రదీప్ గౌడ్, పాల్గొన్నారు.

# బీసీల అభ్యున్నతే తెలంగాణ సమగ్రాభివృద్ధికి బలమైన పునాది

### నూతన సీఎస్ సంజయ్ జాజుకు సమగ్ర వినతిపత్రం

### పెండింగ్ సమస్యల పరిష్కారానికి కాలపరిమితితో కార్యాచరణ కోరిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం.



భారతీయ వెలుగు, హైదరాబాద్, జూలై 13: తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల (బీసీలు) సంక్షేమం, విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారతకు సంబంధించిన పెండింగ్ సమస్యలను అత్యంత ప్రాధాన్యంతో పరిష్కరించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర నూతన ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు, ఐఏఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి బీసీలకు సంబంధించిన పలు కీలక అంశాలపై సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించిన అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గుజ్జ సత్యం మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర నిర్మాణంలో బీసీల పాత్ర అత్యంత కీలకమని, రాష్ట్ర జనాభాలో అత్యధిక శాతం ఉన్న ఈ వర్గాల అభ్యున్నతి లేకుండా సమగ్ర అభివృద్ధి సాధ్యం కాదన్నారు. ప్రభుత్వం బీసీల సంక్షేమంపై ప్రకటిస్తున్న సానుకూల విధానాలు స్వాగతించదగ్గవేనని, అయితే వాటి అమలులో మరింత వేగం అవసరమని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీసీ విద్యార్థులకు సంబంధించిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, బీసీ సంక్షేమ శాఖకు తగిన బడ్జెట్ కేటాయింపులు చేసి నిధుల విడుదలను వేగవంతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా బీసీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి రుణాలు, సబ్సిడీ పథకాలు, యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు త్వరితగతిన అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ గురుకులాలు, హాస్టళ్లలో మౌలిక వసతులు, నాణ్యమైన విద్య, విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని, సంప్రదాయ బీసీ వృత్తులను ఆధునీకరించి మార్కెటింగ్, సాంకేతికత, ఆర్థిక సహాయంతో బలోపేతం చేయాలని కోరారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దే దిశగా నూతన ప్రధాన కార్యదర్శి బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో, బీసీలకు సంబంధించిన పెండింగ్ అంశాలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించి, కాలపరిమితితో కూడిన కార్యాచరణ ప్రణాళిక ప్రకటించాలని గుజ్జ సత్యం సూచించారు. అలాగే బీసీ సంక్షేమానికి సంబంధించిన విధానాల రూపకల్పనలో గుర్తింపు పొందిన బీసీ సంఘాలు, ప్రజాప్రతినిధులు, నిపుణులతో సంప్రదింపులు జరిపి, వారి సూచనలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా రూపొందే విధానాలే దీర్ఘకాలిక ఫలితాలను ఇస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. బీసీల అభ్యున్నతి కేవలం ఒక వర్గం సంక్షేమానికి పరిమితం కాదని, అది తెలంగాణ రాష్ట్ర ఆర్థికాభివృద్ధి, సామాజిక సమానత్వం, సమగ్ర పురోగతికి బలమైన పునాదిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

నూతన ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు బీసీల సమస్యలను సానుకూలంగా స్వీకరించి సంబంధిత శాఖలతో సమీక్షించి తగిన చర్యలు తీసుకుంటారనే పూర్తి విశ్వాసం తమకు ఉందని గుజ్జ సత్యం తెలిపారు. ప్రభుత్వం బీసీల సంక్షేమానికి ఇచ్చిన హామీలను కార్యరూపంలోకి తీసుకువస్తే లక్షలాది బీసీ కుటుంబాలకు న్యాయం జరుగుతుందని, రాష్ట్ర అభివృద్ధిలో బీసీలు మరింత భాగస్వాములు అవుతారని ఆయన అన్నారు. ఈ మీడియా సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం సౌత్ ఇండియా ఇన్‌చార్జ్ సూర్యనారాయణ, గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడు పందరి నాథ్, వెంకన్న, అశోక్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు, వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఓటు హక్కు పరిరక్షణకు ‘ఎస్ఐఆర్” అవకాశాన్ని వినియోగించుకోవాలి

### ఫారాల వినియోగం, నమోదు ప్రక్రియపై ఎమ్మార్వో విక్రం వివరణ

### “సర్” అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఐనవోలు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నకరకంటి మోహన్ గౌడ్

హనుమకొండ, జూలై 13 : ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై అయినవోలు మండలంలోని పంతిని, పున్నేల్, ఐనవోలు గ్రామాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, ఓటర్లకు ఎస్ఐఆర్‌లో ఉపయోగించే వివిధ దరఖాస్తు ఫారాలు, నమోదు ప్రక్రియ, అర్హతలు, సవరణలు, ఓటరు జాబితాలో వ్యక్తిగత వివరాల నవీకరణ తదితర అంశాలపై ఎమ్మార్వో విక్రం సమగ్రంగా వివరించారు. ఓటర్ల నుంచి స్వీకరించిన ఎస్ఐఆర్ దరఖాస్తు ఫారాలను నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా తిరిగి సమర్పించాలని ఆయన సూచించారు. ఫారాల పూరణలో ఎలాంటి సందేహాలు లేదా ఇబ్బందులు ఎదురైనా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సంబంధిత బీఎల్‌ఏలు, బీఎల్‌ఓలు పూర్తి సహకారం అందించి ఫారాలను సక్రమంగా నింపేందుకు సహాయం చేస్తారని తెలిపారు. ప్రతి అర్హుడైన ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటరు వివరాలను సరిచూసుకుని, అవసరమైన దరఖాస్తులను సమర్పించి తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ప్రతి అర్హ ఓటరు సద్వినియోగం చేసుకోవాలని ఐనవోలు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నకరకంటి మోహన్ గౌడ్ పిలుపునిచ్చారు. ఐనవోలు మండలంలోని పంతిని, పున్నేల్, అయినవోలు గ్రామాల్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మోహన్ గౌడ్ మాట్లాడుతూ.. ఓటరు వివరాలను సకాలంలో సరిచేసుకొని, అవసరమైన ఫారాలను గడువులోపు సమర్పించడం ద్వారా ఓటు హక్కును పరిరక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి సుధీర్ గౌడ్, రఘు, అయినవోలు 170వ బూత్ బీఎల్‌ఏ తాటికాయల ప్రశాంత్, పున్నేల్ బీఎల్‌ఏ ఎడ్ల జగన్ తదితరులు పాల్గొన్నారు.

## వి.వి. వినాయక్ చేతుల మీదుగా ‘అదే నీవు అదే నేను’ చిత్రంలోని ‘మనసా మనసా’ పాట విడుదల



హైదరాబాద్ (వాయిస్ టుడే) : రొమాంటిక్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న “అదే నీవు అదే నేను” చిత్రం నుంచి ‘మనసా మనసా’ అనే మెలోడీ పాటను స్టార్ డైరెక్టర్ వి.వి. వినాయక్ విడుదల చేశారు. శ్రీ లక్ష్మీ వీరభద్ర క్రియేషన్స్ బ్యానర్‌పై కాండ్రేగుల గోవిందు నిర్మిస్తున్న ఈ చిత్రానికి యువ దర్శకుడు కొండల్ దర్శకత్వం వహిస్తున్నారు. త్రినాథ్ వర్మ, యశ్వంత్ పెండ్యాల, తన్వీ నేగి, సహర్ కృష్ణన్ ప్రధాన పాత్రలు పోషించారు. సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా వి.వి. వినాయక్ మాట్లాడుతూ, దర్శకుడు కొండల్‌కు ఇది తొలి చిత్రం అయినప్పటికీ మంచి విజయం సాధించి దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. అలాగే నిర్మాత గోవిందుకు ఈ సినిమా విజయవంతమైన ఆరంభం కావాలని, భవిష్యత్తులో మరిన్ని మంచి చిత్రాలు నిర్మించాలని కోరుకున్నారు. ‘మనసా మనసా’ పాట ఎంతో ఆహ్లాదకరంగా ఉందని, సినిమా కూడా ప్రేక్షకాదరణ పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పాటకు పూర్ణాచారి సాహిత్యం అందించగా, కనిష్క స్వరాలు సమకూర్చారు. ప్రముఖ గాయకుడు జావెద్ అలీ ఆలపించిన ఈ మెలోడీని దర్శకుడు కొండల్ అందంగా చిత్రీకరించారు. హీరో త్రినాథ్ వర్మ, హీరోయిన్ తన్వీ నేగి మధ్య రొమాంటిక్ కెమిస్ట్రీ, నిమ్మల జయపాల్ రెడ్డి ఛాయాగ్రహణం పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ చిత్రంలోని పాటల ఆడియో హక్కులను ప్రముఖ సంస్థ ఆదిత్య మ్యూజిక్ దక్కించుకుంది.


**చిత్ర సాంకేతిక బృందం:** నిర్మాత: కాండ్రేగుల గోవిందు, దర్శకత్వం: కొండల్, సంగీతం: కనిష్క, ఛాయాగ్రహణం: నిమ్మల జయపాల్ రెడ్డి, ఎడిటింగ్: ఛోటా కె. ప్రసాద్, సాహిత్యం: పూర్ణాచారి, డైలాగ్స్: వై. అమ్మిరాజు, ఆర్ట్ డైరెక్టర్: నార్ని శ్రీనివాస్.

# మహిళా నాయకురాలిపై అనుచిత వ్యాఖ్యలు ఖండనీయం వెంటనే చర్యలు తీసుకోవాలి

### బీసీ దళ్ జాతీయ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి

హైదరాబాద్, జూలై 13: తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి పేరిట ప్రచారంలో ఉన్న ఆడియోలో సీనియర్ మహిళా నాయకురాలు, యాదవ సంక్షేమం కోసం దశాబ్దాలుగా సేవలందిస్తున్న ఈశ్వరమ్మ యాదవ్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు వస్తున్న ఆరోపణలను బీసీ దళ్ జాతీయ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి తీవ్రంగా ఖండించారు. మహిళలను అవమానించే భాష ఏ సమాజానికీ శోభనివ్వదని, సమాజ సేవలో జీవితాన్ని అంకితం చేసిన మహిళా నాయకురాలిని కించపరచడం కన్నతల్లిని అవమానించినంత బాధ కలిగిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా జీవితంలో ఉన్న ప్రతి నాయకుడు మహిళల పట్ల గౌరవం, సంయమనం, బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.

తెలంగాణ రాష్ట్రంలోని యాదాద్రి దేవస్థానం ట్రస్ట్ బోర్డులో ఈశ్వరమ్మ యాదవ్‌కు సభ్యురాలిగా అవకాశం కల్పించడాన్ని జీర్ణించుకోలేక కొందరు యాదవ సామాజిక వర్గాన్ని



అవమానించేలా, బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడుతున్నారనే ఆందోళన వ్యక్తమవుతోందని కుమారస్వామి పేర్కొన్నారు. ప్రభుత్వ నియామకాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేయడం ప్రజాస్వామ్యంలో సహజమే అయినప్పటికీ, ఒక మహిళను లేదా ఒక సామాజిక వర్గాన్ని కించపరిచే వ్యాఖ్యలు చేయడం, కుల అహంకారాన్ని ప్రదర్శించే ధోరణి ఏ పరిస్థితుల్లోనూ సమర్థనీయం కాదన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు బీసీ వర్గాల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

ఈ వ్యవహారంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే దృష్టి సారించి వాస్తవాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఈ అంశాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దృష్టికి లిఖితపూర్వకంగా తీసుకెళ్లి, మహిళల గౌరవాన్ని పరిరక్షించేలా పార్టీ స్థాయిలో తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తామని తెలిపారు. ఆరోపణలు నిజమని తేలితే సంబంధిత వ్యక్తిపై పార్టీ నియమావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు యాదవ సమాజానికి, బీసీ వర్గాలకు బహిరంగ క్షమాపణ చెప్పేలా చర్యలు ఉండాలని కోరారు. మహిళల గౌరవం, బీసీ సమాజ ఆత్మగౌరవం, రాజ్యాంగబద్ధ సమానత్వ విలువలను కాపాడడం ప్రతి రాజకీయ పార్టీ బాధ్యత అని దుండ్ర కుమారస్వామి అన్నారు. మహిళలను లేదా సామాజిక వర్గాలను అవమానించే వ్యాఖ్యలకు ప్రజాస్వామ్యంలో స్థానం లేదని స్పష్టం చేశారు. రాజకీయ భేదాభిప్రాయాలు వ్యక్తుల గౌరవాన్ని దెబ్బతీసే స్థాయికి వెళ్లకూడదని, సమాజంలో సామరస్యాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిపై ఉందని ఆయన పేర్కొన్నారు.

# ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

**బీఎల్ఓలకు బీఎల్ఏలు పూర్తి సహకారం అందించాలి**

**తక్కువ పురోగతి ఉన్న పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**



హనుమకొండ, జూలై 13(వాయిస్ టుడే): ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్--2026) కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి, భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా వంద శాతం పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండలోని వికాస్‌నగర్, సమ్మయ్యనగర్ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించి బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ, డిజిటలైజేషన్, పెండింగ్ వివరాలను సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. మొబైల్ యాప్ ద్వారా బీఎల్ఓలు నిర్వహిస్తున్న డిజిటలైజేషన్ విధానాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. డేటా నమోదు, ఫారాల అప్‌లోడ్, వివరాల ధృవీకరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత నాణ్యతతో పనులు పూర్తి చేయాలని సూచించారు.

జిల్లాలోని రెండు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో డిజిటలైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) బీఎల్ఓలకు పూర్తి సహకారం అందిస్తూ ప్రతి అర్హ ఓటరిని గుర్తించాలని, ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తప్పిపోకుండా అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. డిజిటలైజేషన్ పురోగతి తక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాలను జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించి ప్రతిరోజూ సమీక్షించాలని ఆదేశించారు. అవసరమైన చోట అదనపు సిబ్బందిని వినియోగించి నిర్దేశిత గడువులోగా లక్ష్యాలను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రతి అర్హత ఓటరికి ఎన్యూమరేషన్ ఫారం అందేలా విస్తృత చర్యలు చేపట్టాలని, పంపిణీ చేసిన ఫారాలను పూర్తి వివరాలతో నింపి ఈ నెల 14 లోగా సంబంధిత బూత్ లెవల్ అధికారులకు అందజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని, అందిన ఎన్యూమరేషన్ ఫారాలను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే డిజిటలైజేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా సమగ్రంగా ఎన్యూమరేషన్ నిర్వహించడం ప్రతి అధికారి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు.సఈ పరిశీలనలో జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) శ్రీనివాస్, ఆర్డీఓ వెంకటేష్, తహసీల్దార్ రవీందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, బీఎల్ఓలు, బీఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**హనుమకొండ కలెక్టరేట్‌ను ముట్టడించిన టీడబ్ల్యూజెఎఫ్**

**ఇంటి స్థలాలు, హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్**

**కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పణ**

హనుమకొండ జిల్లా, జూలై 13(వాయిస్ టుడే): జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజెఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండ కలెక్టరేట్‌ను భారీ ఎత్తున ముట్టడించారు. ఫెడరేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు టి.వి. రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్ నేతృత్వంలో జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన జర్నలిస్టులు కలెక్టరేట్ ఎదుట పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ?ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు దయాసాగర్, చంద్రశేఖర్ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమించే జర్నలిస్టుల సంక్షేమాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఎలాంటి కొర్రీలు లేకుండా అక్రెడిటేషన్ కార్డులు, ఇంటి స్థలాలు కేటాయించి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల కోసం ఉచిత వైద్యం అందేలా హెల్త్ కార్డులు జారీ చేయాలని, రద్దయిన రైల్వే కన్సెషన్ పాస్‌లను పునరుద్ధరించాలని, ప్రభుత్వమే ఉచిత బీమా సౌకర్యం కల్పించాలని కోరారు.

ఆందోళన అనంతరం టీడబ్ల్యూజెఎఫ్ ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ న్యాయమైన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ?ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర నాయకులు బొక్క దయాసాగర్, చంద్రశేఖర్, జిల్లా కోశాధికారి ఈసంపల్లి రమేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పి. గోపాల్, సహాయ కార్యదర్శి మంద రాజేష్, ఈర్ల తిలక్, రాజు, వలీ, పశ్చిమ నియోజకవర్గం కన్వీనర్ అనిల్ రెడ్డి, కార్యదర్శి వెంకటేష్, కోశాధికారి హుస్సేన్, సంపత్, రాజేందర్, పరకాల నియోజకవర్గ అధ్యక్షులు చంద్రమౌళి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు నాగేందర్, సెక్రెటరీ దాసరి విజయ్, కోశాధికారి దేవేందర్, అశోక్, సుమన్, మనోహర్ పెద్ద సంఖ్యలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

## డిగ్రీ విద్యార్థిని అనుమానాస్పద మృతి

**కాజీపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు**

**కుటుంబ కలహాల నేపథ్యంలో ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానం**

కాజీపేట, జూలై 13 (వాయిస్ టుడే): హనుమకొండ లోని నయీం నగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్న ఓ డిగ్రీ విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో ఆత్మహత్య చేసుకున్న ఘటన కాజీపేటలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంసజుహేరియా (19) డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఆమె తన తల్లి నస్రీన్, సోదరుడు అమీర్‌తో కలిసి గత నాలుగు నెలలుగా హనుమకొండ నయీం నగర్‌లో అద్దె ఇంట్లో నివాసం ఉంటోంది. ఇటీవల కాలేజీ తరఫున స్టడీ టూర్‌కు వెళ్లిన జుహేరియా మూడు రోజుల క్రితం తిరిగి వచ్చింది. అయితే కుటుంబ సభ్యులకు తెలియకుండా నయీం నగర్‌లోని ఇంటిని ఖాళీ చేసి, కాజీపేట జూబ్లీ మార్కెట్ ప్రాంతంలో మరో ఇంటిని అద్దెకు తీసుకుని ఉంటున్నట్లు కుటుంబ సభ్యులు గుర్తించారు. ఈ విషయంపై ఆదివారం రాత్రి సుమారు 9.30 గంటల సమయంలో కుటుంబ సభ్యులు ఆమెను ప్రశ్నించడంతో గొడవ జరిగినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం కుటుంబ సభ్యులు భోజనానికి వెళ్లి తిరిగి వచ్చేసరికి ఇంటిలోని మధ్య గదిలో జుహేరియా సీలింగ్ ఫ్యాన్ హుక్కుకు చున్నీతో ఉరివేసుకుని కనిపించింది. వెంటనే బంధువుల సహాయంతో కిందకు దించినప్పటికీ అప్పటికే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి చేతులపై కోసుకున్న గాయాలు ఉన్నట్లు గుర్తించారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

హనుమకొండ, జూలై 13 (వాయిస్ టుడే): వరంగల్ నగరంలోని అండర్ రైల్వే బ్రిడ్జి సమీపంలో గల పెరికవాడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రైల్వే గేట్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. 2021-22 విద్యా సంవత్సరంలో ఈ బడిలో టెన్త్ పూర్తి చేసిన విద్యార్థులు ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు పాఠాలను బోధించిన ప్రధానోపాధ్యాయులు సుమన, సీనియర్ ఉపాధ్యాయులైన వి. శ్రీనివాస్ రెడ్డి, పెరుమాండ్ల సాంబమూర్తి లను ఘనంగా సత్కరించి తమ గురుభక్తిని చాటుకున్నారు. అంతకుముందు తాము చదువుకున్న రోజులను గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య అనుబంధాన్ని పెంచేందుకు ఇటువంటి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాలు దోహదం చేస్తాయన్నారు. ఉన్నత విద్యను అభ్యసించి లక్ష్యాలను సాధించేందుకు శ్రమించాలన్నారు. వివాహాలు అయినప్పటికీ చదువును కొనసాగించాలని సూచించారు. అంతకుముందు 2025-26 విద్యా సంవత్సరంలో టెన్త్ టాపర్ గా నిలిచిన ఎస్. వరుణ్ సాయిని ఘనంగా సన్మానించి బహుమతినీ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బాలాజీ, రాజ్ కుమార్, కార్తీక్, వినయ్, పవన్ కళ్యాణ్, దేవేందర్, సృజన్, చందు, అఖిల, సౌమ్య, నస్రీన్, సమ్రిన్, రాజేశ్వరి, ప్రత్యూష, బంగారం, జైనాబీ, మేఘన, సంతోషినిని పాల్గొన్నారు.



## రైతాంగ ఉద్యమనేత రాయల చంద్రశేఖర్ వర్ధంతి సభలు నిర్వహించండి

తొర్రూరు , జులై 13 వాయిస్ టుడే : భారత రైతాంగ ఉద్యమ నేత సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ కేంద్ర కమిటీ సభ్యులు రాయల చంద్రశేఖర్ 2వ వర్ధంతిని జులై 15న ఘనంగా నిర్వహించాలని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం చనిపోయిన రాయల చంద్రశేఖర్ వర్ధంతి సభలు జులై 15న జిల్లాలలో 16న ఖమ్మంలో నిర్వహించాలని సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని రవి తెలిపారు. తొర్రూరులో సోమవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టిన ఢిల్లీ రైతాంగ ఉద్యమంలో ముఖ్యమైన పాత్ర నిర్వహించిన సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు రాయల చంద్రశేఖర్ అని అన్నారు. రైతాంగ ఉద్యమం సందర్భంగా మోడీ ప్రభుత్వం దిగివచ్చి ఇచ్చి విస్మరించిన హామీలను అమలు కోసం వాళ్ళు రాష్ట్రాలలో జరిగిన రైతాంగ పోరాటంలో చంద్రశేఖర్ ముఖ్య నాయకులు అని అన్నారు. భారత విప్లవోద్యమంలో కార్మిక, కర్షక ఐక్యతతో ఆకస్మిక తిరుగుబాట్ల ద్వారా రాజ్యాధికారాన్ని సాధించాలని రూపొందించిన సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ రాజకీయ విధానాన్ని కీలక పాత్ర పోషించారని ఆయన అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు రైతాంగానికి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు కోసం ఉద్యమించాలని అదే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో రాయల చంద్రశేఖర్ నిర్వహించిన ప్రజా పోరాటాల ద్వారా అనేక విజయాలను ప్రజలకు అందించిన ఘనత ఉందని అన్నారు. జులై 15న వాడవాడల ఆయన రెండవ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా మాజీ కార్యదర్శి ఇరుగు అనిల్, టియుసిఐ జిల్లా నాయకులు శ్రీరాం పుల్లయ్య,జీ.సంపత్,ఎం మధు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



## సర్ ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలి

తొర్రూరు, జులై 13 వాయిస్ టుడే : భారత ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన జనాభా గణన ప్రక్రియలో భాగంగా నిర్వహిస్తున్న సర్ ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు తొర్రూరు మండలంలోని పోలేపల్లి గ్రామంలో 2002 సర్ సవరణ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులతో ఎన్యూమరేషన్ ఫామ్స్ ఎలా నింపాలి, ఏ వివరాలను సక్రమంగా నమోదు చేయాలనే అంశంపై గ్రామ నాయకులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ సర్ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి,క్లస్టర్ ఇంచార్జి నల్లమాస ప్రమోద్ కుమార్, గ్రామ పార్టీ ఇంచార్జి మాలోత్ కాలు నాయక్, మండల క్లస్టర్ ఇంచార్జ్ షేక్ అంకూస్, మాజీ సర్పంచ్ పందుల యాకయ్య, మాజీ ఎంపీటీసీ పులిపాటి సోమలింగం, వార్డు సభ్యులు పందుల వెంకటసోములు, మాజీ వార్డ్ నెంబర్ పులి రఘుపతి, మాజీ విద్యా కమిటీ చైర్మన్ పులి సోమయ్య, బూత్ కన్వీనర్ హెచ్ యాకయ్య, సోషల్ మీడియా ఇన్ఛార్జి పందుల విజయ్ కుమార్, పులి రమేష్, పందుల రాజశేఖర్, పందుల వంశీ, పున్నం సోమయ్య, పనికిరి యాకయ్య పాల్గొన్నారు.




## డిస్ట్రిక్ట్ సెన్సస్ హ్యాండ్‌బుక్ తయారీపై మూడు రోజుల శిక్షణ

**క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి**

**జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి**

హనుమకొండ, జూలై 13(వాయిస్ టుడే): జనగణన--2027లో భాగంగా డిస్ట్రిక్ట్ సెన్సస్ హ్యాండ్‌బుక్ (ఱఱర్‌తీఱష్ట జవఅంబం ష్ణుఅఎశీశీ--ఱజఅదీ) తయారీకి సంబంధించి మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ జనగణన ప్రక్రియలో డిస్ట్రిక్ట్ సెన్సస్ హ్యాండ్‌బుక్‌కు అత్యంత ప్రాధాన్యత ఉందని తెలిపారు. జిల్లాకు సంబంధించిన గ్రామీణ, పట్టణ ప్రాంతాల సామాజిక, ఆర్థిక, మౌలిక సదుపాయాల సమాచారాన్ని సమగ్రంగా సేకరించి డిస్ట్రిక్ట్ సెన్సస్ హ్యాండ్‌బుక్ రూపొందించనున్నట్లు పేర్కొన్నారు.

ఈ నెల 13, 14, 15 తేదీల్లో మూడు రోజులపాటు నిర్వహించే ఈ శిక్షణ కార్యక్రమంలో గ్రామ డైరెక్టరీ, పట్టణ డైరెక్టరీల తయారీకి సంబంధించిన తొమ్మిది ప్రధాన అంశాలపై క్షేత్రస్థాయి సిబ్బందికి సమగ్ర అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. సమాచార సేకరణలో ఖచ్చితత్వం, పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమం కోసం గ్రామ పాలనాధికారులు (వీపీఓలు), పంచాయతీ కార్యదర్శులను క్షేత్రస్థాయి సిబ్బందిగా నియమించినట్లు తెలిపారు. మొదటి రోజు భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్, ధర్మసాగర్ మండలాలకు చెందిన క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణ నిర్వహించారు. శిక్షణలో సెన్సస్ డైరెక్టరేట్ గణాంకాధికారి సతీష్ డిస్ట్రిక్ట్ సెన్సస్ హ్యాండ్‌బుక్ తయారీ విధానం, గ్రామ, పట్టణ డైరెక్టరీల రూపకల్పన, సమాచార సేకరణ పద్ధతులు, నమోదు ప్రక్రియ, డేటా ఖచ్చితత్వం తదితర అంశాలపై సవివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గణాంకాధికారి రామ్ దయాకర్ రెడ్డి, ఎంపీఎస్‌వోలు, టెక్నికల్ అసిస్టెంట్లు, గ్రామ పాలనాధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# అమెచ్యూర్ నెట్‌బాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సమావేశం

**మొట్టమొదటిసారిగా నిబద్ధతతో కూడిన కమిటీ ఏర్పాటు**

**అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి**



హనుమకొండ, జూలై 13 (వాయిస్ టుడే): హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నూతనంగా ఏర్పాటైన హనుమకొండ జిల్లా అమెచ్యూర్ నెట్‌బాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సమావేశం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యవర్గ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో మొట్టమొదటిసారిగా నిబద్ధతతో కూడిన కమిటీ ఏర్పడిందని తెలిపారు. రాబోయే రోజుల్లో యువతకు క్రీడల్లో మెరుగైన అవకాశాలు కల్పించేందుకు తాము కృషి చేస్తామని చెప్పారు. ఎంతోమంది యువకులు సరైన ప్రోత్సాహం లేక క్రీడల్లో రాణించలేకపోతున్నారని, ఇకపై నూతన కమిటీ ఆధ్వర్యంలో ప్రతిభ కలిగిన ప్రతి క్రీడాకారుడికి ప్రోత్సాహం అందించేందుకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. రానున్న సీనియర్ ఇంటర్ నెట్‌బాల్ పోటీల్లో పాల్గొనేందుకు ప్రతిభావంతులైన క్రీడాకారులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి క్రీడల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి మరియు సంబంధిత శాఖ మంత్రితో మాట్లాడి ప్రత్యేక చొరవ తీసుకున్నందుకు అసోసియేషన్ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సమావేశంలో పలు ముఖ్యమైన తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. హనుమకొండ జిల్లా నెట్‌బాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని అన్ని అనుబంధ యూనిట్ల ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు. జిల్లాలో నెట్‌బాల్ ఆడేందుకు అనువైన ప్రదేశాలను గుర్తించి వార్షిక క్రీడా క్యాలెండర్ రూపొందించాలని నిర్ణయించారు. సబ్ జూనియర్, జూనియర్, మహిళలు, పురుషుల విభాగాల్లో జిల్లా స్థాయి ఛాంపియన్‌షిప్‌ల నిర్వహణకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేసి రాష్ట్రస్థాయి పోటీలకు పంపాలని తీర్మానించారు. అదేవిధంగా, అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి గారి సూచనలు మరియు రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లాలో రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించాలనే నిర్ణయం కూడా తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, డీవైఎస్ఓ ప్రశాంత్, అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ నరేష్, జనరల్ సెక్రటరీ చోడవరపు సూర్యారావు, జాయింట్ సెక్రటరీ సంజూషా, ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లకొండ సతీష్, కోశాధికారి శశిధర్ రావు, కార్యవర్గ సభ్యులు మాదాడి సందీప్, హనుమకొండ సోమయ్య కాలెబ్, వద్నాల సామ్రాట్, ఎర్ర మహేందర్, వేల్పుల రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్
హైదరాబాద్
మంగళవారం 14 జూలై 2026

# రాష్ట్ర పోలీస్ క్రీడల్లో వరంగల్ పోలీసుల ప్రతిభా

**బాక్సింగ్‌లో ఓవరాల్ ఛాంపియన్‌గా వరంగల్ పోలీస్ టీం**

**పతకాల పంట పండించిన స్పెషల్ పార్టీ పోలీసులు**

**క్రీడాకారులను అభినందించిన సీపీ ఎన్. శ్వేత**



హనుమకొండ, జూలై 13 (వాయిస్ టుడే): రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ సిబ్బంది సత్తా చాటారు. 5వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ డ్యూటీ మీట్‌లో భాగంగా నిర్వహించిన పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో వరంగల్ స్పెషల్ పార్టీ పోలీసులు బాక్సింగ్ విభాగంలో అద్భుత ప్రతిభ కనబరిచి పలు పతకాలను సాధించారు. బాక్సింగ్ విభాగంలో ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను వరంగల్ పోలీస్ బాక్సింగ్ టీం కైవసం చేసుకుంది. మల్కాజ్‌గిరి కమిషనరేట్ పరిధిలో ఘనంగా నిర్వహించిన రాష్ట్ర పోలీస్ క్రీడల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన క్రీడాకారులు మహిళా, పురుషుల విభాగాల్లో పలు బంగారు, వెండి, కాంస్య పతకాలను సాధించారు. మహిళల బాక్సింగ్ విభాగంలో పతకాలు సాధించిన ఇ. జమున, బి. శోభారాణి, ఎన్. స్వర్ణలత రెడ్డి, ఎన్. సుజాత, స్వర్ణ భారతి, దివ్యశ్రీ, సుష్మ, సౌజన్య, పురుషుల బాక్సింగ్ విభాగంలో మెడల్స్ సాధించిన హన్మకొండ అజయ్ కుమార్, బి. దేవప్రసాద్, సీహెచ్. మహేందర్ యాదవ్, జి. హరీష్, సీహెచ్. సాయికుమార్, ఆర్. యోగేశ్వర్ లను వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ఐపీఎస్ అభినందించారు. పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణలోనే కాకుండా క్రీడా రంగంలోనూ ప్రతిభ కనబరుస్తున్నారని, క్రీడల్లో రాణించే సిబ్బందికి శాఖాపరంగా గుర్తింపు ఉంటుందని సీపీ తెలిపారు.

**క్రీడాకారులకు అండగా అధికారుల ప్రోత్సాహం..**

వరంగల్ పోలీస్ శాఖలోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడంలో ఏఆర్ విభాగం అడిషనల్ డీసీపీ వేముల శ్రీనివాస్ ప్రత్యేక చొరవ చూపుతున్నారని పోలీస్ వర్గాలు పేర్కొన్నాయి. తెలంగాణ పోలీస్ బాక్సింగ్ కోచ్ నిరంజన్ సూచనలు, సలహాలతో క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ ఇప్పించి రాష్ట్ర స్థాయి పోటీలకు సిద్ధం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. అలాగే ఏసీపీ నాగయ్య క్రీడాకారులను శారీరకంగా దృఢంగా ఉండేలా ప్రతిరోజూ సాధన చేయిస్తూ, పోటీ తత్వాన్ని పెంపొందిస్తూ క్రీడా నైపుణ్యాలను మెరుగుపరిచారని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వేముల శ్రీనివాస్, సురేష్ కుమార్, ఆర్. ప్రభాకర్ రావు, బాలస్వామి, ఏసీపీలు నాగయ్య, సురేంద్ర, ఆర్ఐ అడ్మిన్ స్పర్జన్ రాజ్, ఆపరేషన్స్ ఆర్ఐ ఉదయ భాస్కర్, ఆర్ఎస్ఐలు శరత్ కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. క్రీడా స్ఫూర్తితో వరంగల్ పోలీసుల విజయం రాష్ట్ర పోలీస్ శాఖకు ఆదర్శంగా నిలిచిందని అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.



## ఖమ్మం కవులకు అంతర్జాతీయ మహాసభలలో సత్కారం

ఖమ్మం , జూలై 13 ( వాయిస్ టుడే): మండలి వేంకట కృష్ణారావు శతజయంతి ఉత్సవాల సందర్భంగా 3 వ అంతర్జాతీయ తెలుగు రచయిత్రుల మహాసభలు, కేబీఎన్ కళాశాల కొత్తపేటఆవరణలో ప్రముఖ రచయిత్రి యద్దనపూడి సులోచనారాణి సభా ప్రాంగణమునందు మహాసభలలో మూడవ వేదిక అయినటువంటి ఇల్లందుల సరస్వతీ దేవి సభా వేదికపై రెండు రోజులపాటు నిర్వహించిన కవి సమ్మేళనములకు కన్వీనర్ గా వ్యవహరించిన లెనిన్ శ్రీనివాస్ మరియు సమన్వయకర్తలుగా సహకరించిన ఎడవల్లి శైలజ తిరునగరి శ్రీనివాస్ లకు సమాపన సభలో పద్మభూషణ్ ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో ఆచార్య కె ఆర్ రజనీ వయసు చాన్సులర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం శ్రీకాకుళం డాక్టర్ రాయపాటి శైలజ చైర్మన్ ఆంధ్ర ప్రదేశ్ మహిళా కమిషనర్ బోడపాటి తేజస్విని ఆంధ్ర ప్రదేశ్ సృజనాత్మక మరియు సంస్కృతి సమితి తేళ్ల అరుణ నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షురాలు సభల నిర్వహణ కమిటీ సభ్యురాలు కరెడ్ల సుశీల డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్ డాక్టర్ గుత్తికొండ సుబ్బారావు డాక్టర్ జివి పూర్ణచంద్ డాక్టర్ వి.నారాయణరావు తదితర ప్రముఖుల చేతుల మీదుగా సాహిత్య సేవలు అందిస్తున్న లెనిన్ శ్రీనివాస్ ను ప్రశంసిస్తూ ఘనంగా సన్మానించడం జరిగినది ఈ సందర్భంగా లెనిన్ శ్రీనివాస్ కు సమన్వయ కమిటీలో బాధ్యతలు నిర్వహించిన ఎడవల్లి శైలజ తిరునగరి శ్రీనివాస్ లను కూడా సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా సాహితీ ప్రముఖులు వీరిని అభినందించారు.

## పోలవరం ముంపును కప్పిపుచ్చేందుకే కాళేశ్వరంపై విమర్శలు

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కౌంటర్**



ఖమ్మం, జూలై 13 ( వాయిస్ టుడే): భద్రాచలం ప్రాంతంలో 184 చ.కి.మీ, 36 గ్రామాలపై పోలవరం ముంపు ప్రభావం కాళేశ్వరం ప్రాజెక్టులో నీటిని నిల్వ చేస్తే భద్రాచలం పట్టణంతో పాటు 44 గ్రామాలు ముంపునకు గురవుతాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విమర్శించారు. భద్రాచలం ప్రాంతానికి ముంపు ముప్పు కాళేశ్వరం వల్ల కాదని, దిగువన ఆంధ్రప్రదేశ్‌లో నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ ప్రభావం వల్లనే ఉందని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని కేంద్ర జల సంఘం పోలవరం ప్రాజెక్టు అథారిటీ కూడా అధికారికంగా గుర్తించిన అంశాన్ని మంత్రి ఉత్తమ్ తెలుసుకోవాలని పువ్వాడ సూచించారు.

పోలవరం ముంపు సమస్యపై ప్రజల దృష్టి మరల్చేందుకే కాళేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని పువ్వాడ మండిపడ్డారు. భద్రాచలం వద్ద గోదావరి నది బెడ్ లెవల్ సుమారు 26 మీటర్ల లోతులో ఉండగా, పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావం కారణంగా అక్కడ ఎప్పుడూ 13.15 మీటర్ల నుంచి 17.72 మీటర్ల వరకు నీటి మట్టం నిల్వ ఉంటుందని, ఇదే భద్రాచలం ప్రాంతంలో ప్రధాన సమస్యగా మారిందన్నారు. ఈ పోలవరం ముంపు నివారణకు భద్రాచలం ప్రాంత ప్రజల రక్షణకై ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా కనీస సమీక్ష జరపకుండా కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం చేస్తోందని పేర్కొన్నారు. పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావంతో భద్రాచలం పరిసర ప్రాంతాల్లోని 36 గ్రామాల పరిధిలో సుమారు 184 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం ముంపు ప్రభావానికి గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఇలాంటి అత్యంత జటిలమైన, ప్రజల జీవనానికి సంబంధించిన సమస్యను పక్కదారి పట్టిస్తూ కాళేశ్వరం ప్రాజెక్టుపై అసత్య ప్రచారం చేయడం బాధ్యతారాహిత్యం అని విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పోలవరం బ్యాక్‌వాటర్ ముంపు సమస్యపై కేంద్ర ప్రభుత్వం దృష్టికి పలుమార్లు తీసుకెళ్లి, భద్రాచలం ప్రాంత ప్రజల హక్కుల కోసం పోరాటం చేసిందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గుర్తు చేశారు.



## నస్తీపూర్‌లో గ్రామంలో కాలబైరవ స్వామికి అభిషేకం

నర్సాపూర్ (వాయిస్ టుడే): నియోజకవర్గంలో హత్నూర మండలంలోని నస్తీపూర్ గ్రామంలో సోమవారం నాడు కాలభైరవ స్వామి కి అభిషేకం చేశారువందేళ్ల కు ఒకసారి వచ్చే అత్యంత అరుదైన మహా శైవాక్షయోగం పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో ఈ అభిషేకం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నస్తిపూర్ గ్రామ సర్పంచ్ ప్రమీల సాయిలు ఉప సర్పంచ్ మహేందర్ పటేల్ మాట్లాడుతూ ఈ అభిషేకం ఫలితంగా పుష్కలంగా వర్షాలు కురిస్తే రైతాంగం మరియు ప్రజలు సుఖ సంతోషంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహేందర్ పటేల్ వార్డు సభ్యులు శంకర్, ఫీల్డ్ అసిస్టెంట్ సాయిలు,ప్రభాకర్ రెడ్డి, గ్రామ ప్రజలు యువతి యువకులు పాల్గొన్నారు.

## సీనియర్ న్యాయవాది విద్యాసాగర్ అకాల మృతి

**న్యాయవాదుల ఘన నివాళి**



భద్రాచలం, జూలై 13 : భద్రాచలం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది కె. విద్యాసాగర్ సోమవారం ఉదయం హఠర్మరణం చెందారు. విద్యాసాగర్ మృతి పట్ల పట్టణ ప్రముఖులు, న్యాయవాదులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భద్రాచలం బార్ అసోసియేషన్ సభ్యులు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించి విద్యాసాగర్ తో తమ అనుబంధం ను గుర్తు చేసుకున్నారు. ఆయన మృతి తమకు తీరని లోటని న్యాయవాదులు ఆవేదన వ్యక్తం చేసారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. విద్యాసాగర్ కుటుంబం కు అన్నివిధాల, అన్నీ వేళలా అండగా ఉంటామని న్యాయవాదులు పేర్కొన్నారు. సంతాప సభ లో జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శివ నాయక్ పాల్గొని దివంగత కె. విద్యాసాగర్ కి పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం న్యాయవాదులంతా రెండు నిమిషాల మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ, కె. విద్యాసాగర్ న్యాయవాద వృత్తిలో నిబద్ధత తో నిజాయితీ గా సేవలందించారని అన్నారు. క్రమశిక్షణ తో ఉన్నత విలువలు పాటిస్తూ, సేవాభావానికి ప్రతీకగా నిలిచారని పలువురు న్యాయవాదులు సంతాప సభ లో కొనియాడారు. విద్యాసాగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుని గా పని చేసిన కాలం లో బార్ అభివృద్ధికి, న్యాయవాదుల సమస్య ల పరిష్కారానికి విశేష కృషి చేసిన ఆదర్శవంత నాయకుడని కొనియాడారు. ఆయన అందించిన సేవలు భద్రాచలం బార్ అసోసియేషన్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఆయన మరణం భద్రాచలం బార్ అసోసియేషన్‌కే కాకుండా, యావత్ న్యాయవాద సమాజానికి తీరని లోటని సభలో పాల్గొన్న న్యాయవాదులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొడాలి శ్రీనివాసన్, ఉపాధ్యక్షులు సున్నం రమేష్, జనరల్ సెక్రెటరీ పూసాల శ్రీనివాసాచారి, జాయింట్ సెక్రటరీ తాత లలిత, కోశాధికారి దన్నాన రాము, లేడీ రిప్రజెంట్ తరుణీ, సీనియర్ న్యాయవాదులు ఎం.వి రామారావు, మాజీ అధ్యక్షులు కోట దేవదానం, ఆర్. కృష్ణకుమారి పలివేల నరసింహారావు , నండూరి శ్రీనివాసరావు, కె.శ్రీమన్నారాయణ,రావి రామ్మోహన్, షేక్. అక్టర్, టి చైతన్య, సోముల గిరిప్రసాద్, పసుపులేటిరాంబాబు , పి. సోమరాజు, చుక్క నాగ అంబేద్కర్,పేరాల వెంకటేశ్వర్లు, పేరాల నాగరాజు, బి. అరుణ్ చంద్, కె. అరుణశ్రీ, కె. ప్రకాష్, నర్మదా, పామరాజు తిరుమలరావు, అవులూరి సత్యనారాయణ, నర్మదా,ఎం.వి. రమ, ఎస్. సతీష్,పి భాస్కరరావు, పులుసు ప్రసాద్,రామ తిరుపతి, ఎస్ మల్లేష్, ఎం. సంధ్యారాణి, వలవల సురేష్ కుమార్, విద్యాదరి, సౌజన్య,బి. శారద, దాట్ల సంధ్య,కొత్తపల్లి రాంబాబు, పూనెం మధు, సోయం కామేష్ పాల్గొన్నారు.



## రాముని సన్నిధిలో హనుమంతుని మౌన దీక్ష

**అయోధ్య శ్రీరామ మందిరంలో అవినీతిపై సీబీఐతో విచారణ చేపట్టాలి : కాంగ్రెస్ నేత వి హెచ్.**

(భద్రాచలం, జూలై 13 ) అయోధ్య రామాలయం లో జరిగిన అవినీతి పై సీబీఐ తో విచారణ చేపట్టాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వి.హనుమంతరావు డిమాండ్ చేసారు . ఈ విషయమై ఆయన సోమవారం భద్రాద్రి రాముని సన్నిధి లో మౌన దీక్ష చేపట్టారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం సమీపంలో కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి ప్రతీక అయిన అయోధ్య శ్రీరామ మందిరంలో అవినీతి అంశంపై ఆయన నిరశన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ అవినీతి పై సీబీఐ తో విచారణ చేపట్టి దోషులను కఠనం గా శిక్షించాలని డిమాండ్ చేసారు. శ్రీరామ మందిర నిర్మాణం వంటి పవిత్ర కార్యక్రమంలో "అయోధ్య శ్రీరామ మందిరంలో జరుగుతున్న అవకతవకలు – ఆరోపణలు పై ఆయన విచారం వ్యక్తం చేశారు. భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసే ఏ అవకతవకలైనా వెలుగులోకి తీసుకువచ్చే లా సీబీఐ తో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ మౌనదీక్షకు సంఘీభావం తెలుపుతూ భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, సర్పంచ్ పూనెం కృష్ణ, ఉపసర్పంచ్ రత్నం కవిత, పలువురు వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో వీడియో ఫోటోగ్రాఫర్స్ నూతన కార్యవర్గం



పెద్దపల్లి జిల్లా: జులై 12. (వాయిస్ టుడే): గోదావరిఖని లో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా శనిగరపు మల్లేష్ ఈరోజు స్థానిక ఫోటో భవన్ లో అసోసియేషన్ ఎన్నికలు పెద్దపల్లి జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇట్టి ఎన్నికలను ఎన్నికల అధికారులుగా బైరం సతీష్, ఎలగందుల శ్రీనివాస్, ఎండి మహబూబ్, కొడిపెల్లి వాసు రావు, కసిఓజ్జుల నరసింహ చారి ఉండగా మూడు పానెల్ లు నామినేషన్ వేయడం జరిగింది. మిట్టపల్లి సమ్మయ్య ప్యానల్ కు 18 ఓట్లు రాగా, గుబ్బల సుబ్రహ్మణ్యం ప్యానల్లకు 58 ఓట్లు, శనిగరపు మల్లేష్ ప్యానల్ కు 106 ఓట్లతో 51 ఓట్ల మెజారిటీతో గెలుపొందడం జరిగింది. ఇట్టి ఎన్నికలలో పెద్దపెల్లి జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోగుల విజయ్, ప్రధాన కార్యదర్శి వీ.ఐ. ఇర్ఫాన్, కోశాధికారి అల్లం సతీష్, ఉదయ్ కుమార్ తదితరులు పరిశీలకులుగా వ్యవహరించారు. ఈ గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్క ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రతిరోజు అసోసియేషన్ సభ్యుల సమస్యల కోసం కృషి చేస్తానని గెలిచిన అభ్యర్థులు హామీ ఇవ్వడం జరిగింది.

# పోతునూరు పాఠశాలలో ఘనంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

## "మన ఆరోగ్యం - మన బాధ్యత"



నాగార్జునసాగర్/పోతునూరు జూలై 13 వాయిస్ టుడే : నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని పెద్దవూర మండల కేంద్రం లోని పోతునూరు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో 1 నుండి 19 ఏళ్ల వరకు ఉన్న పిల్లలకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ – పరిశుభ్రతపై ఉపాధ్యాయుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రాం నాయక్ మాట్లాడుతూమన ఆరోగ్యం మన బాధ్యత అనే నినాదంతో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే లిజాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలి ను పోతునూరు ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులందరికీ లిఅల్బెండజోల్‌లి నులిపురుగుల నివారణ మాత్రలను ఉచితంగా పంపిణీ చేశారు. 1 నుండి 19 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి విద్యార్థి ఈ మాత్రను తప్పనిసరిగా వేసుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు.

నులిపురుగుల వల్ల కలిగే నష్టాలు: కడుపులో చేరే నులిపురుగులు మనం తినే ఆహారంలోని పోషకాలను, రక్తాన్ని పీల్చివేస్తాయి. దీనివల్ల రక్తహీనత, శారీరక ఎదుగుదల ఆగిపోవడం, అలసట, చదువుపై ఏకాగ్రత తగ్గడం వంటి సమస్యలు వస్తాయని వైద్యులు తెలిపారు.

మాత్ర వేసుకునే విధానం: ఈ మాత్రను నమిలి లేదా నీళ్లతో మింగాలి. చిన్న పిల్లలకు నీళ్లలో కలిపి ఇవ్వడం జరిగింది. ఇది కడుపులోని నులిపురుగులను పూర్తిగా నిర్మూలిస్తుందని ఉపాధ్యాయులు వివరించారు.

ఆరోగ్య సూత్రాలు: మాత్రలతో పాటు చేతుల పరిశుభ్రత పాటించడం, బయటకు వెళ్లేటప్పుడు చెప్పులు ధరించడం, పండ్లు కూరగాయలు బాగా కడిగి తినడం, శుద్ధి చేసిన నీరు తాగడం, గోళ్లు కత్తిరించుకోవడం వంటి అలవాట్లను అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో లిఆశ వర్కర్ యం. రాణిలి, ఉపాధ్యాయ బృందం లిశ్రీమతి మెహజబీన్, గులాం అంజాద్, అంజుమ్ ఆరా, బేబీలత, అనితలి పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. "ఆరోగ్యమే మహాభాగ్యం" అని, విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువుల్లో, ఆటల్లో రాణించగలరని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. పరిశుభ్రతను పాటిద్దాం... ఆరోగ్యకరమైన భారతదేశాన్ని నిర్మిద్దామని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**

# సాగు భూముల పరిరక్షణ కై కదం తొక్కిన ఆదివాసీలు

## సిపిఎం ఆధ్వర్యంలో ఐ టి డి ఎ ముట్టడి




(భద్రాచలం, జూలై 13 ) తమ సాగు లో ఉన్న భూముల పరిరక్షణ కై కదం ఆదివాసీ గిరిజనులు సోమవారం భద్రాచలం లో కదం తొక్కారు. తమ సమస్యల పరిష్కారానికి భారీ ర్యాలీ నిర్వహించి , ఐటిడిఎ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా లో మాజీ ఎంపి డాక్టర్ మీడియం బాబురావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారు రవికుమార్, జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, అన్నవరపు కనకయ్య, కారం పుల్లయ్య మాట్లాడుతూ గిరిజనుల సాగులో ఉన్న భూములను పరిరక్షించాలని డిమాండ్ చేసారు. వీరి ఆధ్వర్యం లో గిరిజనులు వారి సమస్యలతో కూడిన వినతి పత్రం ను ఐటిడిఏ పిఓ బి రాహుల్ కి అందించారు. మోడీకి రేవంత్ రెడ్డికి పెద్ద తేడా కనిపించడం లేదని మోడీ విధానాలని రేవంత్ అవలంబిస్తున్నారని ఆరోపించారు. గిరిజనుల సాగులో ఉన్న భూముల పంటలను సైతం ధ్వంసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్ హయాంలో నాలుగున్నర లక్షల ఎకరాలకు పట్టాలు ఇస్తే ఎన్నికల ముందు ఎనిమిది లక్షల ఎకరాలకు పట్టాలిస్తామన్న రేవంత్ రెడ్డి గెలిచాక ఎనిమిది ఎకరాలకు కూడా పట్టాలు ఇవ్వలేదని అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన పట్టాదారులపై కూడా కాంగ్రెస్ హయాంలో ఫారెస్ట్ అధికారులు కేసులు నమోదు చేస్తుంటే ప్రభుత్వం చూసి చూడంటే వివరించడం దుర్మార్గమని అన్నారు. స్వయాన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఫారెస్ట్ అధికారులు ప్రభుత్వ మాట వినటం లేదు అని చెప్పటం హాస్యస్పందంగా ఉందని రవికుమార్ ఎద్దేవా చేశారు.

గిరిజనుల సాగులో ఉన్న ప్రతి ఎకరాకు పట్టా ఇచ్చేంతవరకు సిపిఐ ఎం పోరాటాన్ని విరమించేది లేదని గిరిజనుల సాగులో ఉన్న పట్టా భూములకు వెంటనే రైతుబంధు పథకాన్ని అమలు చేయాలని కోరారు. వలస ఆదివాసి గిరిజనుల వద్ద ఫారెస్ట్ అధికారులు దొంగ ప్రతిపాదనలు పెడుతున్నారని గతంలో పట్టాలి ఇచ్చిన భూములకు ఒక వంతు ఆదివాసి గిరిజనులను ఉంచుకొని మూడువంతులు ప్రభుత్వం అప్ప చెప్పాలని వేధింపులకు గురి చేస్తున్నారని మచ్చ ఆరోపించారు. వలస ఆదివాసీలకు సర్ పేరుతో ఓట్లను తొలగించి వారికి సంక్షేమ పథకాలను రద్దు చేసి కుట్రలు పన్నుతున్నారని అన్నారు. గిరిజనుల సాగులో ఉన్న భూమికి త్రీఫేస్ కరెంటు ఇచ్చి బోర్లు ప్రభుత్వమే వేసి ల్యాండ్ డెవలప్మెంట్ స్కీం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసి గిరిజనులపై ఫారెస్ట్ అధికారుల వేధింపులను ప్రభుత్వం వెంటనే నిలిపివేయకపోతే మిల్టెంట్ ఉద్యమాల కైనా సిపిఎం సిద్ధంగా ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర, జిల్లా నాయకులు ఎ జె.రమేష్, అన్నవరపు సత్యనారాయణ, కొలగాని బ్రహ్మచారి,రేపాకుల శ్రీనివాస్,లిక్కి బాలరాజు, మందలపు జ్యోతి, గడ్డం స్వామి,నిమ్మల వెంకన్న, చిరంజీవి నాయుడు, మొరంపూడి శ్రీనివాస రావు, ముదిగొండ రాంబాబు, మరణం చంద్రయ్య, కొండబోయిన వెంకటేశ్వర్లు, పాయం నరసింహారావు, దుబ్బ గోవర్ధన్, కొమరం కాంతారావు, పాకాల వెంకటరావు, మచ్చ రామారావు, తులసి రామ్, నాయకులు మడివి రమేష్, గౌరీ నాగేశ్వరరావు, సరియన్ కోటేశ్వరరావు, అమర్ సింగ్, వైవి రామారావు, పి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి, ఏన్ లీలావతి తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ ఐ ర్ ముగింపు తేదీని పొడిగించాలి

### అడ్వకేట్ జగన్ మోహన్, బిఎస్పీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు.

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) జూలై 13: బిఎస్పీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్ మీడియాతో మాట్లాడుతూ... ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ఎంతో ప్రాధాన్యమైనదని అర్హులైన వయోజనులకు కచ్చితంగా ఓటు హక్కు కల్పించడం రాజ్యంగం కల్పించిన హక్కు అని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని కానీ ఈ నెల 24 వరకూ ఓటర్లకు ఇచ్చిన ఎస్ ఐ ర్ గడువు ముగుస్తుందని,కాకపోతే అత్యధిక ఓటర్లు నిరక్ష్యరాస్యులని వారి ఎన్యుమరేషన్ ఫామ్ నింపడానికి ఇతరులపై ఆధారపడాల్సి వస్తుందని,అట్లాగే 2002 ఓటర్ లిస్ట్ ప్రజలకు అందుబాటులో లేకపోవడం,నిర్మల్ లోని ఎక్కువమంది ప్రజలు వలసలు వెళ్లారని,మరియు విదేశాల్లో జీవన ఉపాధి కోసం వెళ్లివారని, ఉద్యోగస్తులపై విపరీతమైన ఒత్తిడి కూడా ఉండటం వలన, ఇంకా ఇతరాత్ర కారణాల వలన గడువులోపు ప్రజలు ఫామ్స్ ఇవ్వకపోతే అమూల్యమైన ఓటు హక్కు కోల్పోవాల్సి వస్తుందని,నేటికి ఎన్యుమరేషన్ పామ్ లు కూడా అందని వారు కూడా ఉన్నారని ఆరోపణలు ఉన్నాయని,అందువలన గడువు ముగింపు తేదీనీ పొడిగించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ గారికి వినవించడం జరుతున్నాదని అడ్వకేట్ జగన్ మోహన్ అన్నారు. ఈ విషయములో బిఎస్పీ పార్టీ తరపున ఉన్నత అధికారులను కలువనున్నామని అన్నారు.ఈ సమావేశంలో ప్రదాన కార్యదర్శి చింతకుంట రాజేశ్వర్,ఉపాధ్యక్షులు లక్ష్మీ యాదవ్,జిల్లా కార్యదర్శి చెరుకు రాజ్యం,కోశాధికారి పడిగేల రాజేష్,జిల్లా సభ్యులు కాటం ప్రభాకర్,నిర్మల్ నియేజకవర్గం అధ్యక్షులు క్యాతం సాగర్,ఉపాధ్యక్షులు సంజయ్,అభ్రాం పాల్గోన్నారు.



## తెలంగాణ బొగ్గు గనుల పారిశ్రామికాభివృద్ధి లక్ష్యంగా బిజెపి

### బిజెపి రాష్ట్ర నాయకురాలు సోమారపు లావణ్య

### గోదావరిఖని కేంద్ర బొగ్గు & గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి రామగుండం పర్యటనకు ఘన స్వాగతం

పెద్దపెల్లి జిల్లా : జులై.13 (వాయిస్ టుడే) : కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సింగరేణి భరోసా యాత్రలో భాగంగా గోదావరిఖానికి స్వాగతం. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, సింగరేణి కార్మికులు, యువత, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మనవి చేస్తున్నాము. సోమారపు లావణ్య మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి, కేంద్ర బొగ్గు ు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ప్రత్యేక చొరవతో తెలంగాణకు కొంగుబంగారమైన సింగరేణి సంస్థను ఆర్థికంగా మరింత బలోపేతం చేయడంతో పాటు, దానిపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మంది కార్మికులు మరియు వారి కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తాడిచర్ల-×× బొగ్గు బ్లాక్‌ను ఎలాంటి వేలం (ూబవ్షిఅశీఅ) నిర్వహించకుండా నేరుగా సింగరేణికి కేటాయించడం హర్షణీయమైన నిర్ణయం. గత కాంగ్రెస్ హయాంలో జరిగిన బొగ్గు బ్లాకుల కేటాయింపుల వివాదాల అనంతరం, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం దేశవ్యాప్తంగా బొగ్గు బ్లాకుల కేటాయింపులు ప్రధానంగా వేలం ద్వారానే జరుగుతున్నాయి. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణపై ఉన్న ప్రత్యేక దృష్టితో, సింగరేణి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని దాదాపు 11 సంవత్సరాల తర్వాత ఎలాంటి వేలం లేకుండా నేరుగా కేటాయించిన దేశంలోని ఏకైక బొగ్గు బ్లాక్ "తాడిచర్ల-××" కావడం విశేషం.

దాదాపు 20 సంవత్సరాలుగా సింగరేణి కార్మికులు, ప్రజాప్రతినిధులు కోరుతున్న ఈ బ్లాక్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సింగరేణి సంస్థకు కేటాయించడం వల్ల రాబోయే 50--60 సంవత్సరాల పాటు బొగ్గు ఉత్పత్తికి భరోసా లభించడంతో పాటు, సింగరేణి సంస్థ మరింత బలోపేతం కావడానికి, తెలంగాణ పారిశ్రామికాభివృద్ధికి, లక్షలాది కార్మిక కుటుంబాల భవిష్యత్తుకు ఇది ఎంతో కీలకమైన నిర్ణయంగా నిలుస్తుంది. అన్నారు. కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి రామగుండం నియోజకవర్గ ప్రజల తరఫున ఘన స్వాగతం పలుకుతూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాము.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



రాయికల్ ( వాయిస్ టుడే): రాయికల్ మండల వడ్డే లింగాపూర్ గ్రామంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో వడ్డే లింగాపూర్,చింతలూరు గ్రామాల గీతా కార్మికులకు ,తాట్లవాయి గ్రామంలో తట్లవాయి గ్రామాలకు చెందిన కల్లుగీత కార్మికులకు 100శాతం సబ్సిడీతో 160 కాటమయ్య రక్షణ కిట్ల ను పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్ష పాతి ప్రభుత్వం..గత ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ నూతన కార్యక్రమాలు అమలు చేస్తున్నాం.

గీతా కార్మికుల వృత్తి కత్తిమీద సాము లాంటిది. కాటమయ్య కిట్లు గౌడన్న ల పాలిట రక్షణ కవచం. కుల వృత్తులు కుల సంఘాల అభివృద్ధి కి నిధులు మంజూరు చేశా..

ముఖ్యమంత్ర గారితో కలిసి పనిచేసి నియోజకవర్గ అభివృద్ధి కి మరింత కృషి చేస్తా.

ఇందిరమ్మ ఇళ్లు మంజూరు తో గ్రామాల్లో పండగ వాతావరణం

మనిషికి నిత్య అవసరాలు అయిన కుడు గూడు గుడ్డ కాంగ్రెస్ తోనే సాధ్యం.

సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ చీరల పంపిణీ తో లబ్ధిదారుల సంక్షేమం కోసం కృషి

లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనలను అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణాలు చేపట్టాలి..

అర్హులు అందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం..

రాయికల్ ను ధర్మపురి ఎక్సైజ్ సర్కిల్ నుండి జగిత్యాల కు మార్చిన..

ఇటీవల జగిత్యాల సర్కిల్ లో 20 మంది గౌడన్న లు గాయాలబారిన పడ్డారు.

రూపాయి విలువ తగ్గుతున్నా గీతా కార్మికుల రక్షణ కోసం కాటమయ్య కిట్లు పరికరాలు విదేశాల నుండి ప్రభుత్వం దిగుమతి చేస్తుందని గౌడన్నలు గమనించాలని అన్నారు. కాటమయ్య కిట్లు అందరూ ఉపయోగించుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మెన్ కాటిపెళ్ళి గంగారెడ్డి, సర్పంచ్ లు మానస సాయి కుమార్ గౌడ్,ఆకుల మల్లేశం,బనావత్ రమేష్,జ్యోతి సంతోష్,ఉప సర్పంచ్ లు,బీసీ వెల్ఫేర్ అధికారి జయరాజ్, ఎంపిడిఓ చిరంజీవి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ రావు, పాక్స్ చైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి ,మాజీ ఎంపీపీ సంధ్యారాణి,కోల శ్రీనివాస్ , ఎఎెష జిల్లా కార్యదర్శి యం ఏ ముఖీద్, జిల్లా పార్టీ ఎస్టీ సెల్ సురేందర్ నాయక్ , ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమల రాజ్ కుమార్,సర్పంచ్ లు ప్రసాద్,మహేందర్, గౌడ సంఘం అధ్యక్షులు మహేష్ గౌడ్,సర్పంచులు, నాయకులు, ఎక్సైజ్ అధికారులు మండల గ్రామ నాయకులు గౌడ సంఘంసభ్యులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పూర్తి స్థాయి విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి

### తెలంగాణలో విద్యావ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ సీఎం ఇంటి ముట్టడికి బయలుదేరిన ఆప్ నేతల అరెస్ట్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)జూలై 13: ఆమ్ ఆద్మీ పార్టీ (ఎ ఎ పి) తెలంగాణ ఆధ్వర్యంలో పూర్తి స్థాయి విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని తెలంగాణలో విద్యావ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన సీఎం నివాసం ముట్టడిలి కార్యక్రమానికి వెళ్తున్న నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆప్ తెలంగాణ లిరాష్ట్ర జాయింట్ సెక్రటరీ సయ్యద్ హైదర్, జిల్లా జనరల్ సెక్రటరీ సీ.హెచ్. వినోద్ కుమార్, జిల్లా ట్రెజరర్ అబ్దుల్ సాధిక్ తోలి పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖకు పూర్తి స్థాయి మంత్రిని నియమించకపోవడంతో విద్యావ్యవస్థ నిర్లక్ష్యానికి గురవుతోందని, విద్యార్థులు, ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆప్ నాయకులు ఆరోపించారు. వెంటనే పూర్తి స్థాయి విద్యాశాఖ మంత్రిని నియమించి, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు శాంతియుతంగా చేపట్టిన కార్యక్రమాన్ని అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని నాయకులు పేర్కొన్నారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, ప్రజల హక్కులు, నాణ్యమైన విద్య కోసం ఆమ్ ఆద్మీ పార్టీ పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు.



## ప్రతి మాదిగ పల్లెలో ఆత్మగౌరవ MRPS జండా ఎగురవేయాలి

### జులై 7 ఎంఆర్పిఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని

### మైసగన్న బుచ్చంద్ర మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు

సంగారెడ్డి (వాయిస్ టుడే): పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బోరపట్ల గ్రామం హత్నూర మండలంలో మాదిగ విద్యార్థులతో, యువతతో గంగారం మాదిగ , నరేందర్ మాదిగ అధ్యక్షతన సోమవారం నాడు సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ వీఞాూ జిల్లా అధ్యక్షులు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ,32 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం ద్వారా ఎస్సీ వర్గీకరణ సాధించాం. మాదిగ విద్యార్థులు ఎస్సీ వర్గీకరణ ఫలాలు వినియోగించుకోవాలి విద్యార్థులు డ్రాపౌట్ కాకుండా ఉన్నత విద్య అభ్యసించాలని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా జనాభా కలిగిన మాదిగలు విద్య ఉద్యోగ ఆర్థిక రంగాల్లో వెనుకబడి ఉన్నారు, వర్గీకరణ ద్వారా మన వాట సాధించుకున్నం విద్యారంగంలో ముందుకెళ్తే భవిష్యత్తు ఉన్నత ఉద్యోగాలు సాధించవచ్చు, భవిష్యత్తులో రాజకీయ రంగంలో కూడా ముందుకు సాగాలని పద్మశ్రీ మందకృష్ణ మాది గారి అడుగుజాడల్లో నడుస్తూ రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని అలాగే, జులై 7న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని మాదిగ పల్లెల్లో ఆత్మగౌరవ జెండా ఎగురవేస్తూ పండగ చేసుకోవాలని అలాగే ఎమ్మార్పీ ఉద్యమంలో యువత భాగస్వాములు అయి జాతి భవిష్యత్తు నిర్మాణానికి ముందుకు సాగాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంధగల్ల వీరయ్య మాదిగ ఎమ్మెస్ పి జిల్లా గౌరవ అధ్యక్షులు దేవులపల్లి మహేష్ మాదిగ ఎమ్మెస్ ఎప్ జిల్లా కన్వీనర్ మాణిక్యం మాదిగ, నరేందర్ మాదిగ, గంగారం మాదిగ, నరేష్ మాదిగ మాదిగ విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రివర్యులచే నూతన లయన్స్ క్లబ్ అధ్యక్షుడు, కార్యదర్శి, కోశాధికారి గార్లకు ఘనంగా సన్మానం

మక్తల్ జులై 13 వాయిస్ టుడే ప్రతినిధి: లైన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ భీమా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమము తేదీ 12 జూలై ఆదివారం రోజు పట్టం రవి కన్వెన్షన్ హాల్ నందు మాజీ అధ్యక్షులు లయన్ ఏ సత్యాంజనేయులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రోగ్రాం చైర్మన్ లయన్ +.జయపాల్ రెడ్డి యొక్క స్వాగత ఉపన్యాసంతో కార్యక్రమం ప్రారంభమైనది. అదేవిధంగా లైన్స్ అంతర్జాతీయ సంస్థ వ్యవస్థాపకులు లయన్ మెల్విన్ జోన్స్ చిత్రపటానికి అతిధులచే పూలమాల సమర్పణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గౌరవ మంత్రివర్యులు లయన్ డాక్టర్ వాకిటి శ్రీహరి గారు హాజరైనారు. కార్యక్రమం ఉద్దేశించి వారు మాట్లాడుతూ సమాజంలో సేవ చేసేవాళ్లు చాలామంది ఉంటారు కానీ, సేవను పుచ్చుకునే వాళ్లు ఉన్నప్పుడే సేవ చేసే వారికి అవకాశం ఉంటుందని పుచ్చుకునేవారు లేనప్పుడు సేవ చేసే భాగ్యము కలగదని తెలియజేశారు. అదేవిధంగా లైన్స్ ఐ హాస్పిటల్ నిర్మాణానికి ప్రస్తుతం నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రి పరిసరాల్లో అర్ధ ఎకర స్థలము ఇవ్వడానికి అంగీకారం తెలియజేశారు. ఇన్స్టలేషన్ ఆఫీసర్ లయన్ వీ.ప్రేమ్ కుమార్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ గారు నూతన అధ్యక్షులు లయన్ టి నాగరాజు, కార్యదర్శి లయన్ ఎస్ రమేష్ రావు, కోశాధికారి లయన్ బి అంబాదాసు రావు ఇతర కార్యవర్గము మరియు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ తో ప్రమాణస్వీకారం చేయించారు. మక్తల్ లైన్స్ క్లబ్ డిస్టిక్ 320ూా నందు అత్యుత్తమ సేవలకు పేరుగాంచినదని ఎన్నో



అవార్డులు పొందినదని భవిష్యత్తులో కూడా నూతన కమిటీ మరియు సభ్యులు కలిసి లైన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ బీమాకు ఉత్తమ సేవల ద్వారా మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. అదే విధంగా క్లబ్ ఎక్స్టెన్షన్ చైర్మన్ సేవరత్న లయన్ నటరాజ్ాణ+ గారు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా బీదవారికి వర్షం వస్తే గుడిసెలు కారకుండా అలాంటి కుటుంబాలను ఎంపిక చేసుకొని వారికి తాడిపత్రిలను అందించాలని క్లబ్ సభ్యులకు 15 తాడిపత్రిలను అందించారు.

ఇట్టి సమావేశంలో నూతనంగా ఎంపికైన అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారి గార్లు డాక్టర్స్ డే సందర్భంగా లయన్ఐతీ పి.శ్రీరామ్ లయన్ ఐతీ.అశోక్ లయన్ ఐతీ.మణికంఠ గౌడ్ మరియు ఐతీ.అక్షయ్ కుమార్ గార్లను శాలువతో సత్కరించి సర్టిఫికెట్స్ అందజేశారు. నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన అధ్యక్ష కార్యదర్శి కోశాధికారి గార్లను మంత్రివర్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా నూతన కార్యవర్గ సభ్యులు మంత్రిగారిని శాలువతో పూలకుండితో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా 2026-27 సంవత్సరానికి గాను క్లబ్ యొక్క ఇంటర్నేషనల్ ఫీజు కు సంబంధించిన రెండు లక్షల 50 వేల రూపాయల చెక్కును మంత్రి గారి చేతుల మీదుగా ఇన్స్టలేషన్ ఆఫీసర్ వీప్రేమ్ కుమార్ ాణ+గారికి అందించడం జరిగింది. కార్యక్రమానికి విచ్చేసిన రీజియన్ చైర్ పర్సన్ లయన్ ఖ.మోహన్ గౌడ్ జోన్ చైర్ పర్సన్ లయన్ సరితదీప్ష్ఖుం గార్లను శాలువతో సత్కరించారు. ఇట్టి కార్యక్రమానికి నారాయణపేట క్లబ్ సీనియర్ సభ్యులు లయన్ ఆత్మారాం హెడికే, అధ్యక్షులు రవికుమార్ ఉట్కూర్ క్లబ్ అధ్యక్షులు జయసింహారెడ్డి,సభ్యులు వై జనార్ధన్ రెడ్డి, మశ్చీంద్ర రెడ్డి, రాయచూర్ క్లబ్ నుండి లయన్ పరిటాల రాము పాస్ట్ ఆర్ సి గారు హాజరైనారు. అదేవిధంగా మక్తల్ సీనియర్ లయన్ సభ్యులు వి నరేందర్, డి బసవరాజ్ ,బి కొండయ్య, ప్రోగ్రాం కో చైర్మన్ జి శరణప్ప, వీ.=.రామచంద్రప్ప సిద్ధి లింగయ్య, సుజాత మేడం అరుణ మేడం, జయశ్రీ మేడం, ఆడెం శ్రీనివాస్, కట్ట వెంకటేష్, పాపిరెడ్డి, డి.వి చారి,వీ.వాదిరాజ్ అంజన్ ప్రసాద్, ఆడం సత్యనారాయణ, కోళ్ల వెంకటేష్, సుకన్య శేఖర్, కావలి తాయప్ప, తాన్సింగ్, భార్గవ్ రానా, కర్ని స్వామి, రమేష్ కుమార్, కాకులారం అశోక్, వట్టమ్ రతన్ కుమార్ గుప్తా,ఖ.రవికుమార్ గౌడ్ పాల్గొన్నారు కార్యక్రమానికి వ్యాఖ్యాతగా లయన్ూా.రవి కిరణ్ ఐజ మరియు లయన్ ఐ.ఎ.చారి ఫాస్ట్ ప్రెసిడెంట్ వ్యవహరించారు.



## కోహీర్ కాంగ్రెస్‌కు కొత్త సారథి నూతనగా ఎన్నికైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సువర్ణ మల్లన్న పటేల్ ను సన్మానించిన యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి అక్షయ్ జాడే

ఝురాసంగం, జూలై 13 (వాయిస్ టుడే) : జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఇటీవల నియమితులైన సువర్ణ మల్లన్న పటేల్.సోమవారం రోజున కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి అక్షయ్ జాడే మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అక్షయ్ జాడే మాట్లాడుతూ, నూతన మండల అధ్యక్షులు సువర్ణ మల్లన్న పటేల్ పార్టీ బలోపేతం. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం మని నాయకుల ఆశాభవం కార్యకర్తలను సమన్వయం చేసుకుని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు..ఈ కార్యక్రమంలో వెంకటపూర్ సర్పంచ్ అశోక్, సీనియర్ నాయకులు ఇలియాస్, కవెల్లి కృష్ణ, అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఆల్బెండోజెల్ మాత్రల పంపిణీ


నాగార్జునసాగర్, జూలై, 13 వాయిస్ టుడే: జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా( ఎన్ డి డి) నల్గొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్యాధికారి డాక్టర్ నగేష్ ఆదేశాల మేరకు నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ విద్యార్థులకు సోమవారం నులి పురుగుల నివారణ లో భాగంగా ఆల్బెండోజెల్ మాత్రలను ఉచితంగా పంపిణీ చేసినట్లు అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ సూపర్వైజర్ కమలమ్మ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నులిపురుగుల నివారణకై ఆల్బెండజోల్ మాత్రల ఆవశ్యకత మొదలగు విషయాలపై విద్యార్థులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య సిబ్బంది మానవ శరీరంలోకి నులిపురుగులు ఎలా ప్రవేశిస్తాయి వాటి నివారణ కొరకు ఆల్బెండోజెల్ మాత్రలు వినియోగించే తీరును వివరించారు. నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని పైలాన్ కాలనీ, హిల్ కాలనీలలో అంగన్వాడీ పాఠశాలలు, ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలలో 4567 మంది విద్యార్థులకు గాను 4253 మంది విద్యార్థులకు సోమవారం ఆల్బెండోజెల్ మాత్రలను ఇచ్చినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్, బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రవికుమార్, సెయింట్ జోసఫ్ పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ లలిత, మోడల్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శేషు, ఇండియన్ ప్రిన్సెస్ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యాన్సీస్ , స్కూల్ ఆఫ్ ఆక్స్ఫర్డ్ ప్రిన్సిపాల్ శివకుమార్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది గంగాబాయి, లింగయ్య, తిరుమలచారి తదితరులు పాల్గొన్నారు.



## బోరు మరమ్మతు పనులను పరిశీలించిన సర్పంచ్ ప్రియాంక రాజేందర్

ఝురాసంగం జూలై 13 (వాయిస్ టుడే): జహిరాబాద్ నియోజకవర్గంలోని కోహీర్ మండలంలోని గురుజువాడ గ్రామంలో గత 20 సంవత్సరాల క్రితం నుండి చేయని చేయడం జరిగింది .గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు గురుజువాడ గ్రామంలో బోరు మరమ్మతు పనులను వేగవంతంగా చేపట్టారు. పనులు జరుగుతున్న ప్రాంతాన్ని గ్రామ సర్పంచ్ ప్రియాంక రాజేందర్ పరిశీలించి, సాంకేతిక సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. గ్రామ ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందేలా బోరులో అవసరమైన మరమ్మతులు, మోటార్ ఏర్పాటు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి, నీటి సరఫరాను పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజేందర్ మాట్లాడుతూ, “గ్రామ ప్రజలకు ఎలాంటి తాగునీటి సమస్యలు రాకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. ప్రజా సమస్యల పరిష్కారమే మా ప్రథమ ప్రాధాన్యం” అని అన్నారు.

### ఆర్ అశీడ్ బి అధికారి గారికి రోడ్డు మరమ్మతులు చేయాలని నియామక పత్రాన్ని అందజేస్తున్న చీకుర్తి నాయకులు జనార్దన్ రెడ్డి



ఝురాసంగం జూలై 13 (వాయిస్ టుడే) : న్యాల్కల్ మండలంలోని చీకుర్తి గ్రామం లో గల పరిస్థితి ఎన్నాళ్లు నరకయాతన రోడ్డు గుంతల మాయంగా మారిన చాల్కిఞ రోడ్ నుశీడి చిక్కుర్తి రోడ్ సుమారు 8.5 కిలోమీటర్ దూరంలో అతి దారుణం గుంతలు పడడంతో రాకపోకలకు వాహనలకు చాలా ఇబ్బందిగా మారింది రోడ్ పరిస్థితి ఇది ఆర్ అశీడ్ బి అధికారులు రోడ్డుకు మరమ్మతులు చేయకపోవడంతో వాహనదారులు రోడ్డు నిత్యం నరకయాతన పడుతున్నారు ఇప్పటికీ ఎన్నిసార్లు వినిపించిన పట్టించుకోవడం లేదు మాకు రోడ్డు మరమ్మతులు చేయాలని ఆర్. అశీడ్ బి అధికారులను చీకూర్కి గ్రామం నాయకులు జనార్దన్ రెడ్డి కోరుతున్నారు.

## కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి: మేయర్ కొలగాని శ్రీనివాస్




కరీంనగర్,జూలై 13(వాయిస్ టుడే): కార్మికుల ప్రధాన సమస్యలను పరిష్కరించి,వారి న్యాయమైన డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలని కోరుతూ వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కరీంనగర్‌లో తెలంగాణ చౌక్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నగర మేయర్ కొలగాని శ్రీనివాస్,డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు,పలు కార్మిక సంఘాల అధ్యక్షులు,నాయకులు,కార్మికులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.మానేరు నదిలో లభిస్తున్న ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలించడం వల్ల స్థానికంగా ఇసుక కొరత ఏర్పడి భవన నిర్మాణ పనులు నిలిచిపోతున్నాయని,దాంతో వేలాది మంది నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని పేర్కొన్నారు.స్థానిక అవసరాల కోసం స్థానిక ఇసుక వినియోగానికి వెంటనే అనుమతులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం ప్రైవేట్ భవనంలో కొనసాగుతున్న లేబర్ కార్యాలయాన్ని కలెక్టరేట్ ప్రాంగణానికి మార్చాలని,భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘానికి ప్రభుత్వం స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్నప్పటికీ కార్మికులకు సంక్షేమ పథకాల అమలు సరిగా జరగడం లేదని,వెంటనే కార్మిక సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి,కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ చొరవతో త్వరలో కరీంనగర్‌లో కార్మికుల కోసం ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు కానుందని మేయర్ తెలిపారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్మికుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేకపోతే కార్మికుల పక్షాన నిలబడి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని మేయర్ హెచ్చరించారు. అనంతరం కార్మిక సంఘాల నాయకులతో కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు,వివిధ కార్మిక సంఘాల నాయకులు,కార్మికులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## లాజికల్ రీజనింగ్ ఒలంపియాడ్‌లో అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు బంగారు పతకం

కరీంనగర్,జూలై 13(వాయిస్ టుడే): విద్యార్థులకు తరగతి గదిలో నేర్చుకునే విషయాలపట్ల విస్తృతమైన అవగాహన ఉండాలని తద్వారా వివిధ పోటీ పరీక్షలలో పాల్గొని ఘన విజయాలను సొంతం చేసుకోగలుగుతారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో విద్యార్థులకు జాతీయ స్థాయిలో నిర్వహించిన ఒలంపియాడ్ పరీక్షలో బంగారు పతకం సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ విషయాల పట్ల విశ్లేషణ కల్పించాలని మరియు వాటి యొక్క విశిష్టతను తెలియపరచినట్లయితే వారు చాలా శ్రద్ధతో ఏకాగ్రతతో విషయాలను సాధన చేస్తారని మరియు గుర్తుపెట్టుకుంటారని చెప్పారు.



## విద్యార్థుల ఆరోగ్యానికి ఆల్బెండజోల్ ఒక ఆరోగ్య ప్రదాయిని

### హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్

హుజూర్ నగర్, జూలై, 13 (వాయిస్ టుడే ప్రతినిధి): జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవకార్యక్రమంలో భాగంగా హుజూర్‌నగర్ పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్ శ్రీ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, “విద్యార్థుల ఆరోగ్యానికి ఆల్బెండజోల్ ఒక ఆరోగ్య ప్రదాయిని. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రను తీసుకోవాలన్నారు. పేగులో పురుగుల నివారణ ద్వారా పిల్లల ఆరోగ్యం మెరుగుపడి, చదువులో ఏకాగ్రత పెరుగుతుంది” అని తెలిపారు. ఈ సందర్భంగా, డాక్టర్ నాగేంద్రబాబు మరియు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ ఆల్బెండజోల్ మాత్రల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో 6 వా వార్డు కౌన్సిలర్ శీలం నాగమణి శ్రీనివాస్,డాక్టర్, మంగ, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ ఆర్ పద్మ, ఇందిరాల రామకృష్ణ, వై.ఉమ, ప్రిన్సిపల్ తాతరాజు శ్రీనివాస్, శ్రీదేవి, ఆశా కార్యకర్త సీత పాల్గొన్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

### గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 29 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.

రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 13 (వాయిస్ టుడే ): ప్రజల వద్ద నుండి ఫిర్యాదు లు స్వీకరించి సమస్యల పరిష్కరమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. సోమవారం రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 29 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరిం చాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖ పై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## విద్యార్థుల ఆరోగ్యమే దేశ భవిష్యత్తుకు పునాది

### విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసిన మేయర్ కొలగాని శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్,జూలై 13(వాయిస్ టుడే): జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ నగరంలోని సుభాష్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి మేయర్ కొలగాని శ్రీనివాస్ విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే దేశ భవిష్యత్తు బలంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు ఆటంకంగా మారే పేగు సంబంధిత నులిపురుగుల నివారణే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలు, కౌమారదశలో ఉన్న వారికి ఆల్బెండజోల్ మాత్రలు వేయడం వల్ల నులిపురుగుల సమస్యను నివారించడంతో పాటు రక్తహీనత తగ్గుతుందని,నీరసం, ఆకలి మందగించడం వంటి సమస్యలు దూరమవుతాయని చెప్పారు. దీనివల్ల పిల్లలు శారీరకంగా దృఢంగా, మానసికంగా చురుకుగా ఉండి చదువుపై పూర్తి ఏకాగ్రతతో మెరుగైన ప్రతిభ కనబరుస్తారని వివరించారు. నేటి బాలలే రేపటి పౌరులు.వారు ఆరోగ్యంగా ఉంటేనే విద్యలో రాణించి,సమాజ అభివృద్ధికి తోడ్పడగలరు.ఆరోగ్యవంతమైన విద్యార్థులే బలమైన దేశ నిర్మాణానికి పునాది అని మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు.ఈ జాతీయ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన వైద్య,విద్యాశాఖ అధికారులను,ఉపాధ్యాయులను అభినందించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు,జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.శ్రీరామ్, కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్,జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా స్థాయి అధికారులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## బి.ఎస్. రావు ఆశయాల సాధన కోసం కృషి చేయాలి

### శ్రీ చైతన్య స్కూల్ ,ఏజిఎం జైప్రకాష్



హుజూర్ నగర్, జులై,13( వాయిస్ టుడే ప్రతినిధి): శ్రీ చైతన్య విద్యా సంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ బి.ఎస్.రావు ఆశయాల సాధన కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని ఏజీఎం జై ప్రకాష్ అన్నారు.హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్లో శ్రీ చైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపకులు దివంగత బి.ఎస్. రావు మూడవ వర్ధంతి సందర్భంగా విద్యాసంస్థ ప్రాంగణంలో సోమవారం స్మారక సభ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య స్కూల్ ఏజీఎం జైప్రకాశ్ మాట్లాడుతూ, నాణ్యమైన విద్యను సామాన్య విద్యార్థులకు చేరువ చేయడంలో బి.ఎస్. రావు చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. విద్యార్థుల సమగ్ర వికాసమే ఆయన లక్ష్యమని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఉపాధ్యాయుని బాధ్యత అని అన్నారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులు బి.ఎస్. రావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పోసాని వెంకటరమణారావు, ఇన్చార్జులు ప్రేమ్ సాగర్, శ్రీనివాస్ రెడ్డి, నాగమల్లేశ్వరి, సంధ్య, రామకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

### బీ పీ పరీక్షలు చేయించుకున్న జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 13 (వాయిస్ టుడే): జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యాలయం లో ఉద్యోగులు, సిబ్బందికి ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రారంభించారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ బీపీ పరీక్షలు చేయించుకున్నారు.సెర్ప్, ఎరిక్సన్ టీపీఏ బీమా సంస్థ జిల్లా గ్రామీణా భివృద్ధి సంస్థ కార్యాలయం లో యశోద హాస్పిటల్స్ మలక్ పేట్ హైదరాబాద్, శరత్ మాక్సీ విజన్, కరీంనగర్ వారి సహకారం తో ఉచిత సమగ్ర వైద్య శిబిరం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, ఉద్యోగు లు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.జనరల్ ఫిజీషియన్, గుండె, స్త్రీ, నేత్ర వైద్య నిపుణులు సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్య లో పాల్గొని ఉచిత వైద్య సేవలను వినియోగించుకున్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి లక్ష్మీనారాయణ, డీపీఓ జయశీల తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాలో తప్పులు జరగకుండా ప్రతి ఇంటి సర్వే చేపట్టాలి

### మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్



కరీంనగర్,జూలై 13(వాయిస్ టుడే); ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన సర్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ 26వ డివిజన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా డివిజన్‌లో విధులు నిర్వహిస్తున్న బిఎల్ఓలతో మాట్లాడి సర్ కార్యక్రమం వివరాలు,ఇంటింటి సర్వే పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఓటర్ల జాబితాలో కొత్త పేర్ల నమోదు, తొలగింపు,మార్పులు తదితర అంశాలపై కమిషనర్ సూచనలు చేశారు.కరీంనగర్ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ పాల్గొని కమిషనర్‌తో కలిసి పరిస్థితిని సమీక్షించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సర్ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఎల్ఓలు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**